

యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

ఆన్‌లైన్ బెట్టింగ్‌లో అధిక మొత్తంలో డబ్బులు పోవడంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం మండలంలోని మల్లాపూర్‌లో జరిగింది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మల్లాపూర్ గ్రామానికి చెందిన శిఖ నగేశ్ కుమారుడు శిఖ రాజు(22)ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడ్డాడు. అధిక మొత్తంతో డబ్బులు పోవడంతో జీవితంపై విరక్తి చెంది ఈ నెల 29న వ్యవసాయ బావి వద్ద పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మంగళవారం మృతిచెందాడు. మృతుని తండ్రి శిఖ నగేశ్ యొక్క ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

బుధవారం 31మే 2023

నేడు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలపై సమావేశం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై చర్చించేందుకు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు సమావేశం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో జే.వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మండలంలోని పలు శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

వైభవంగా శ్రీ కనకదుర్గ దేవి మల్లేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం



నవతెలంగాణ- ఆలేరుటౌన్

శ్రీ కనకదుర్గాదేవి 8 వార్షికోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలో సోమవారం రాత్రి ఆలయ ప్రాంగణంలో పట్టణ పుర ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యుల, భక్తుల సమక్షంలో శ్రీ కనకదుర్గా దేవి మల్లేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా, ఆలయ ప్రధాన అర్చకులు వేదాటి రంగన్న పంతులు సమక్షంలో వేదమంత్రోచ్ఛ రణాల మధ్యన మేళ తాళాలతో



నిర్వహించారు. అంతకుముందు మల్లేశ్వర స్వామిని స్థానిక శివాలయం నుండి పట్టణ పురవీధుల గుండ డప్పు చప్పుళ్ల మేళ తాళాలు వాయిద్యాల చెప్పులతో ఊరేగింపుగా శ్రీ కనకదుర్గ ఆలయానికి అంబారిపై ఊరేగింపుగా తీసుకురావడం జరిగింది. స్వామివారికి అమ్మవారికి పట్టు వస్త్రాలతో సుందరంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణమంతా విద్యుత్ దీపాలతో అలంకరించారు. నవ దుర్గా లను ఆలయ ప్రాంగణం చుట్టూ అందంగా చిత్రీకరించారు. మంగళవారం భక్తులు బోనాలు నైవేద్యంగా తీసుకువచ్చి శ్రీ దుర్గా దేవి, మల్లేశ్వర స్వామి కి నైవేద్యంగా సమర్పించారు. బుధవారం బంధుమిత్రులతో కలిసి ఆలేర్ పట్టణంలోని ప్రజలు చెట్ల కిందికి వెళ్ళనున్నారు. నాలుగు రోజులగా వార్షికోత్సవం కార్యక్రమాలు జరుగుతున్నాయి. 28వ తేదీ ఆదివారం రోజు ఉదయం 10 గంటలకు గణపతి పూజ , పుణ్యవచనం, రిత్విక వరణం, అమ్మవారిక అభిషేకములు, కలశస్థాపన , అర్చన , తీర్థ ప్రసాద వితరణ ,సాయంత్రం 6 గంటలకు అర్చన , తీర్థ ప్రసాద వితరణ, 29వ తేదీ సోమవారం ఉదయం 7 గంటలకు నిత్య పూజ, పారాయణం, అమ్మవారి హోమం, సాయంత్రం నాలుగు 35 నిమిషాలకు శ్రీ మల్లికార్జున స్వామి, శ్రీ కనకదుర్గాదేవి, మల్లీశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం, నిత్య పూజ, తీర్థ ప్రసాద వితరణ, మంగళవారం ఉదయం నిత్య పూజ, తీర్థ ప్రసాద వితరణ,30 వ తేదీ ఉదయం 8 గంటల నుండి అమ్మవారికి బోనాలు సమర్పించుట, 31వ తేదీ బుధవారం బంధుమిత్రులతో వనభోజనాలు , చెట్ల కిందికి వెళ్ళుట జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పుర ప్రముఖుల ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు పండగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ కొలుపుల హరినాథ్, సభ్యులు, పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య, వాయిస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్, పిఏసిఎస్ వైస్ చైర్‌పర్సన్ చింతకింది చంద్రకళ మురహరి, పిఏసిఎస్ మాజీ చైర్మన్ మొరిగాడి చంద్రశేఖర్, వార్డు కౌన్సిలర్ బేతి రాములు, బండిరాజుల శంకర్, పడిగల రాజు , ఘన గాని శంకర్, ఘనగాని ఆనంద్,సీత నవీన్, జూకంటి ప్రవీణ్, నాలం అయ్యప్ప,పాసికంటి కృష్ణ,బెల్దే శ్రీధర్,సముద్రాల సత్యం ,అయితే వెంకటేష్, పులగం భాస్కర్, బోట్ల విశ్వం, కలకోటి జంపయ్య, బెల్దే నాగరాజు, బోట్ల సంపత్, రాపోలు మధుసూదన్, ఎలుగల సాత్విక్ దేవ్, వెలగల సాహిత్ రాజ్ ,సముద్రాల శ్రీనివాస్, బేల్దే కాశీనాథ్, ములుగు అమర్నాథ్, బద్రీనాథ్,రాజేశ్వర్, ఎగిడి మల్లయ్య, ఎలుగల కృష్ణ, గోవర్ధన్ రెడ్డి, పూల నాగయ్య, డాక్టర్ ప్రభాకర్, ఉమేష్, వెంకటేష్,జూకంటి కృష్ణ, చిమి. ఆనందు,బాల్ దే రాములు, బాల్ దే శేఖర్, బాల్ దే కృష్ణ,భీమేష్,ఆంజనేయులు, మద్యల కృష్ణ, బొడ్డు రమేష్, కొప్పు ఉమేష్ పాల్గొన్నారు.

శ్రీ కనకదుర్గాదేవికి బోనాల సమర్పణ

శ్రీ కనకదుర్గ ఆలయ ఎనిమిదో వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మహిళా భక్తులు పట్టణంలోని సంతోష్ నగర్ ,కొలనుపాక రోడ్డు, రంగనాయక వీధి, గణేష్ నగర్, జ్ఞానోదయ కాలనీ, బొడ్రాయి, రంగనాయక వీధి, పెద్దమ్మ వాడ,రామ్ శివాజీ నగర్, అంబేద్కర్ నగర్, రఘునాథపురం రోడ్ కాలనీ,రైల్వే గేటు ,పోచమ్మ వీధి, క్రాంతి నగర్ , సిల్క్ నగర్ , బీసీ కాలనీ, మైత్రి కాలనీ , వడ్డెర బస్తి, చింతల్ బస్తి, బృందావన్ కాలనీ, లక్ష్మీ విలాస్, కాటమయ్య నగర్, రెడ్డిగూడెం,ఆదర్శనగర్ తో పాటు, పట్టణంలోని పలు కాలనీల నుండి మహిళా భక్తులు ఆలయం వద్దకు డబ్బు చప్పుల మధ్య తరలివెళ్లి శ్రీ కనకదుర్గాదేవి, మల్లేశ్వర స్వామి వార్లకు నైవేద్యంగా బోనాలు, నూతన వస్త్రాలు సమర్పించారు. పిండి వంటలు, పాయసం ప్రసాదం పంచారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు ఎలుగల లక్ష్మి, ఎలుగల భాగ్యమ్మ , ఎలుగల శోభ, ఎలుగుల సువర్ణ, ఎలుగల పద్మ, ఎలుగల స్వర్ణలత, రమా, సంధ్య , సోమాశెట్టి హేమలత, మొరిగాడి ఇందిరా, సీస మహేశ్వరి , నీలం పద్మ, ఎలుగల సంగీత, ఎలుగల సావిత్రి పాల్గొన్నారు.

శ్రీ కనకదుర్గ ఆలయాన్ని దర్శించుకున్న బిక్షమయ్య గౌడ్



ఆలేరు పట్టణం లో దుర్గా మాత ఉత్సవాల సందర్భంగా శ్రీ కనక దుర్గా దేవి, మల్లేశ్వర స్వాములను ఆలేరు మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద భిక్షమయ్య గౌడ్ దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ కొలుపుల హరినాథ్ , కార్యనిర్వాహకులు భేతి రాములు బిక్షమయ్యకు అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం వైస్ చైర్మెన్ మొరిగాడి మాధవి వెంకటేష్, పిఏసిఎస్ డైరెక్టర్ కే. సాగర్ రెడ్డి, పుట్ట పవన్ పాల్గొన్నారు.



పండుగ వాతావరణంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు

- జూన్ 2 నుండి 22 వరకు ఉత్సవాలు
- ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు భాగస్వాములు కావాలి
- ఉమ్మడి నల్గొండ జిల్లాలో విజయవంతం చేద్దాం
- రాష్ట్ర మంత్రి విద్యుత్ శాఖ మంత్రి జి.జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 9ఏండ్లు నిండి 10వవసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు సూచనలు, ఆదేశాల మేరకు జూన్ 2 నుండి 22 వరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను జిల్లాలో పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి.జగదీశ్ రెడ్డి పిలుపునిచ్చారు . తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై నల్గొండ,సూర్యాపేట, యాధాద్రి భువనగిరి జిల్లాల ప్రజాప్రతినిధులు, అధికారులతో మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన సన్నాహక సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూఅమరుల ఆశయాల కనుగుణంగా తెలంగాణను తీసుకురావడం జరిగిందని, ఈ 9 ఏండ్ల కాలంలో ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా వినూత్న పథకాలు అమలు చేస్తూ అన్ని రంగాలలో రాష్ట్రం అద్భుత ప్రగతి సాధించి అగ్ర భాగాన నిలిచిందన్నారు. రాష్ట్రం ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించారని,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో ఎన్నో అణచి వేత లు,అవమానాలు గురై అభివృద్ధిలో వెనుక బాటుకు గురైందన్నారు. 2001 లో అందరి భాగస్వామ్యంతో అహింసా,ప్రజాస్వామ్య పద్ధతిలో కె.చంద్రశేఖర్‌రావు నేతృత్వంలో డా.బిఆర్.అంబేడ్కర్ రాజ్యాంగం కనుగుణంగా పార్ల మెంట్ చట్టం ద్వారా రాష్ట్రం సాధించు కున్నామన్నారు. సాధించిన తెలంగాణ రాష్ట్రం తొమ్మిదేండ్లకాలంలో కేసీఆర్ అద్భుత పరిపాలన తో రాష్ట్రం అనేక రంగాల్లో విజయాలు సాధించి మంచి పరిపాలనదక్షుడని విమర్శకుల ప్రశంసలు పొందారన్నారు. వ్యవసాయ రంగంలో రైతాంగానికి విశ్వాసం కలిగించారని, టీఎస్ ఐపాస్ ద్వారా పరిశ్రమలు నెలకొల్పి ఉపాధి కల్పించామన్నారు. తలసరి ఆదాయం లో దేశంలో రాష్ట్రం నెంబర్ 1 గా ఉందని తెలిపారు. కాకతీయుల కాలంలో వ్యవసాయ రంగంలో వెలుగొందిన జిల్లా ఉమ్మడి రాష్ట్రంలో 70ఏండ్లుగా వ్యవసాయం సంక్షోభంలో కూరుకు పోయిందని.రాష్ట్రం ఏర్పాటు తర్వాత వ్యవసాయ రంగం లో ఎక్కువ లాభ పడిన జిల్లా నల్గొండ జిల్లా తెలిపారు.రాష్ట్రం ఏర్పడక ముందు 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేసిన ఉమ్మడి జిల్లా గత 4 సం.లుగా 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేసి దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణ గా ఎదిగిందని వివరించారు. ఉపాధితో పాటు, ఉద్యోగం ,వ్యవసాయం, వైద్యం లో, శాంతిభద్రతలు, పారిశ్రామిక రంగం, వ్యవసాయం ఇలా ఒకటేమిటి అన్నిరంగాలు అభివృద్ధిలో ముందున్నాయని, 2014 కు పూర్వం తెలంగాణ, 2014 తర్వాత తెలంగాణను కళ్లకు కట్టినట్టుగా ప్రజలందరికీ తెలియజేపే బాధ్యత ప్రజాప్రతినిధులతో పాటు, అధికారులందరిపై ఉందని అన్నారు. ఉత్సవాలలో భాగంగా రోజువారి నిర్వహించే కార్యక్రమాలపై మంత్రి పలు సూచనలు చేస్తూ ఉత్సవాలను అధికారులు తమదిగా తీసుకొని నిర్వహించాలన్నారు. అన్ని కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులను,రైతాంగం ను,ప్రజలను భాగస్వామ్యం చేయాలని, సంబంధిత శాసన సభ్యులు ఇతర ప్రజాప్రతినిధుల సమ్మతితో,అందరినీ భాగస్వామ్యులను చేస్తూ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అన్ని శాఖలు గత తొమ్మిది సంవత్సరాలలో సాధించిన ప్రగతిని నివేదికల రూపంలో తయారు చేయాలని, ఈ సమాచారం మొత్తం జూన్ రెండు లోపు ప్రజాప్రతినిధులందరికీ సమర్పించాలని ఆదేశించారు. తెలంగాణ రైతు దినోత్సవం మొదలుకొని జూన్ 22 న నిర్వహించే అన్ని కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రతి శాఖ ఉత్సవాలను ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలని కోరారు. ఆయా శాఖల్లో బాగా పని చేసి ఉత్తమ ప్రతిభ కనబర్చిన అర్హులైన వారికే అవార్డ్ లు, ప్రశంసా పత్రాలు అందచేయాలన్నారు.

నల్గొండ జిల్లా కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణా రెడ్డి,యాదాద్రి భువన గిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సూర్యా పేట కలెక్టర్ వెంకట్రావ్, ఎస్పీలు అపూర్వ రావు, రాజేంద్ర ప్రసాద్, డీసీపీరాజేష్ చంద్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇచ్చిన సూచనలు, ఆదేశాలను పాటిస్తూ ఉత్సవాల నిర్వహణ పై తీసుకున్న చర్యలను వివరించారు. అదే విధంగా ఆయా తేదీలలో నిర్వహించనున్న కార్యక్రమాల సందర్భంగా అవసరమైన ఏర్పాటు, ఆయా రోజుల వారి నిర్వహించే కార్యక్రమాలపై అధికారులకు ఇదివరకే ఆదేశించినట్టు తెలిపారు. సమావేశంలో పాల్గొన్న పలువురు శాసన సభ్యులు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఇన్ని రోజులు చేసిన పనిని గొప్పగా చెప్పుకునేందుకు ఇది చక్కటి అవకాశంగా మార్చుకోవాలని, అలాగే ఈ ఉత్సవాలు ప్రజాప్రతినిధులకు కూడా మంచి అవకాశం అని సలహాలు,సూచనలు అంద చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత,కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి,రాష్ట్ర గీత కార్మికుల సహకార సంఘం చైర్మెన్ పల్లె రవి కుమార్,రాష్ట్ర గొర్రెల పెంపకం సహకార సంస్థ చైర్మెన్ మేకల బాల రాజు యాదవ్, ట్రై కార్ చైర్మన్ రాం చంద్ర నాయక్,రాజ్య సభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, యాదాద్రి భువనగిరి జెడ్పీచైర్మెన్ సందీప్ రెడ్డి,శాసన సభ్యులు రవీంద్ర కుమార్, పైళ్ళ శేఖర్ రెడ్డి,భాస్కర్ రావు,బోల్లం మల్లయ్య యాదవ్, చిరుమర్తి లింగయ్య ,నోముల భగత్,నల్గొండ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ ఆర్.మల్లికార్జున రెడ్డి, మున్సిపల్ చైర్మెన్లు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి చెందుతున్న ఆలేరు పట్టణం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు పట్టణం హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారి, ఆనుకొని రెండు పట్టణాలకు సమదూరంలో మధ్యగా ఉండడం తో దినదినాభివృద్ధి చెందుతుంది. ఆలేరు పట్టణంలో రైల్వే స్టేషన్ తో పాటు జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట, యాదగిరిగుట్ట మండలాల నుండి ఆలేరు పట్టణానికి నిత్యం ఉపాధి, విద్యా, వైద్యం ఇతర పనుల కొరకు ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. హైదరాబాద్ కాజీపేట మధ్యగల రైల్వే స్టేషన్ లలో, ఆలేర్ రైల్వే స్టేషన్ అత్యంత ఆకర్షణీయంగా నిర్మించబడింది. దీంతోపాటు ఆలేర్ రైల్వే స్టేషన్ క్యాంటీన్ టిఫిన్ కు ప్రత్యేక స్థానం ఉంటుంది. ఈ క్యాంటీన్ 40 ఏళ్ల ప్రత్యేక చరిత్ర కలిగి ఉంది. హైదరాబాద్, వరంగల్ వెళ్లే రైలు ప్రయాణికులు, బస్సులలో వచ్చేవారు ఆలేర్ పట్టణంలో ఆగి ఇక్కడే టిఫిన్ చేసి వెళ్లడం విశేషం. సాయిబాబా గుడి జాతీయ రహదారి పక్కనే ఉండడంతో నిత్యానదానాలతో పాటు, ప్రతి గురువారం వందల సంఖ్యలో భక్తులు, ప్రయాణికులు , పలువురు సినీ ,రాజకీయ ప్రముఖులు ఆలయాన్ని దర్శించుకుంటారు.ఈ ఆలయంతోపాటు ఆలేర్ పట్టణంలోని పురాతన శివాలయం ,పోచమ్మ దేవాలయం ,సంతోష్ మాత ఆలయం , ఆంజనేయ స్వామి ఆలయం, బొడ్రాయి ,శ్రీ గోదాదేవి లక్ష్మీదేవి సహిత రంగనాయక ఆలయం ప్రత్యేకంగా చరిత్ర కలిగి ఉన్నాయి. శ్రీరంగం తర్వాత అంతటి ప్రముఖ చరిత్ర గల ఆలయం శ్రీ గోదాదేవి, లక్ష్మీదేవి సహిత రంగనాయక ఆలయం, ఆలేరు పట్టణంలో నిర్మించబడి ఉంది. రెడ్డిగూడెంలో రామాలయం ప్రసిద్ధి చెందాయి. పండుగలు పర్వదినాలలో ఆలయాల్లో వందలాది మంది భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. సోమ, మంగళ, గురు, శుక్ర, శనివారాల్లో భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలను దర్శించుకుంటారు.



35 ఏండ్ల క్రితం పేదవాగు నిత్యం ప్రవహించేది. నీటిమట్టం పైనే ఉండడంతో పాడిపంటలు సమృద్ధిగా పండేవి. రైతులకు కూలీలకు చేతినిండా పని ఉండేది. ఆలేరు వాగు నుండి హైదరాబాద్ నగర నిర్మాణానికి గతంలో కాంట్రాక్టర్లు ఇష్టమైన రీతిలో ఇసుక తరలించారు. మధ్యలో 20 ఏండ్ల పాటు కరువు వచ్చినప్పటికీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక మిషన్ కాకతీయ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని చెరువులు నింపుతుండడంతో ఆలేరు పెద్దవాగు నీరు పారడం ద్వారా కాస్త కరువు తీరినట్లు అయింది. ఒకప్పటి కాలంలో హైదరాబాద్‌కి శీతాకాలంలో భారత రాష్ట్రపతి విడిది కోసం వచ్చినప్పుడు, ఆలేరు పట్టణం నుండి అధికారులు పెద్దవాగునీటిని క్యాన్ లలో నింపుకొని రాష్ట్రపతికి తాగునీరుగా అందించేవారు. 30 ఏండ్ల క్రితం బుగ్గ గింజలు ఉన్న సమయంలో సికింద్రాబాద్, కజీపేట జంక్షన్ మధ్య ప్రయాణం రైలు, ఆలేరులోనే రైలు ఇంజన్ లలో సరిపడా నీరు నింపేవారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ పట్టణం తర్వాత, ఆలేరు వాగు వెంబడి వేలాది ఎకరాల్లో వరి సాగయ్యేది.చేనేత కార్మికులు, పవర్లూమ్ కార్మికులు, బీడీ కార్మికులు సిరిసిల్ల పోచంపల్లి తరహాలో అధిక సంఖ్యలో ఆలేర్ పట్టణంలోని నివసిస్తున్నారు. కార్మికులకు వివిధ కారణాల వల్ల ప్రస్తుతం ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయి. నిత్యం ఆలేరు నుండి సుమారు 3000 నుండి 5000 వరకు ప్రజలు ట్రైన్ ల ద్వారా బస్సుల ద్వారా హైదరాబాద్ వెళ్లి ఉపాధి కోసం వెళ్లి వస్తుంటారు. భువనగిరి, జనగామ పట్టణాలు అతి సమీపంలో దగ్గరగా ఉండడంతో వ్యాపార రంగంలో చెప్పుకోదగ్గ పురోగతి ఇప్పటికీ ఆలేరు పట్టణం సాధించలేక పోతుంది. గతంలో ఆలేరు గ్రామపంచాయతీ 18 వార్డులు కలిగి సుమారు 18 వేల జనాభా కలిగి, పదివేల వరకు ఓటర్లు ఉండేవారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టణీకరణ పెంపొందించే ఉద్దేశంతో గ్రామపంచాయతీలను , మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేయడంతో ఆలేరు గ్రామపంచాయతీ , బహదూర్ పేట గ్రామపంచాయతీ కలుపుకుంటూ ఆలేరు పట్టణం 12 వార్డులతో మున్సిపాలిటీగా ఏర్పడింది. పట్టణంలో రెండు ప్రైవేటు జూనియర్ కళాశాలలు , ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల , డిగ్రీ కళాశాల ,అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కేంద్రం ,2 ప్రభుత్వ బాల బాలికల హైస్కూలు , ఎనిమిది ప్రైవేట్ హైస్కూల్లో , ఐటిఐ కళాశాల,ముప్పై పడకల ఆసుపత్రి , మదర్ డైరీ పాలసీతాలీకరణ కేంద్రం కలిగి ఉన్నది. ఆలేర్ రైల్వే గేట్ వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పరిష్కరించేందుకు ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించినప్పటికీ, ప్రజల సౌకర్యార్థం అండర్పాస్ ఏర్పాటుకు వివిధ పక్షాలు, ప్రజలు పోరాటం చేస్తూనే ఉన్నారు.యువతకు ఉపాధి అవకాశాలు ఏర్పాటు చేసే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి పరిశ్రమల ఏర్పాటు చేయాల్సి ఉంది. ఎముకలు విరిగితే చికిత్స అందించడంలో కేపాల్ తర్వాత, అంతటి పేరు ప్రఖ్యాతలు కలిగిన సంతోషం గల దావకాన ఆలేరు పట్టణంలో పేరొందింది. కట్ల చంద్రయ్య కట్టు కడితే ఇట్టే తగ్గిపోతుందని పలువురి విశ్వాసం. ప్రతి సంవత్సరం గురు పౌర్ణమి రోజున శ్రీరాముని ఆలయం వద్ద బండ మీద దోపిడీ, సమీపంలో గల కులంపాకలో జైన తీర్థ జాతరలు జరుగుతాయి. సోమేశ్వరాలయం విశిష్టంగా పేరొందింది ఇక్కడికి దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకుంటారు.

ఆలేరు పట్టణం పెదవాగులో మూడు కిలోమీటర్లకు ఒకటి చొప్పున పెద్ద ఎత్తున చెక్ డ్యామ్ నిర్మించి , గంధ మల్ల రిజర్వాయర్ నీరు నిత్యం నిల్వ ఉండి ప్రవహించేలా భారీ రిజర్వాయర్ నిర్మాణం ఆలేరు కొలనుపాక మధ్యల ఉన్న భూ విస్తీర్ణంలో చేపట్టాల్సింది ఉంది. దీంతో శాశ్వత నీటి కరువు తొలగించినట్లు అవుతుంది.

కుమారస్వామి యేలుగల
నవతెలంగాణ రిపోర్టర్ ఆలేరు టౌన్

సర్వేనెం169లో అసైన్డ్ భూమి సేకరణను నిలిపివేయాలని ధర్నా

నవతెలంగాణ-చివ్వెంల



మండలంలోని ఐలాపురం గ్రామ రెవెన్యూ శివారులో గల 169 అసైన్డ్ భూమిలో ఆటోనగర్ కొరకు భూసేకరణను వెంటనే నిలిపివేయాలని ఐలాపురం గ్రామ రైతులు మంగళవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు శాంతియుత ధర్నా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ నాలుగుతరాల నుండి అదే భూమిని సేద్యం చేసుకొని జీవనం కొనసాగిస్తున్నామన్నారు.ఎన్‌హెచ్-365 ఖమ్మం-సూర్యాపేట హైవే కింద కొంతభూమిని కోల్పోయామన్నారు.మిగిలిన భూమిని కూడా ప్రభుత్వం వారు తీసుకుంటే మా బతుకు అధోగతి పాలవుతుందన్నారు.ప్రభుత్వం వారు ఆటోనగర్ ఆలోచనను విరమించుకొని మా భూములకు శాశ్వతపట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలనాయకులు బోడపట్ల శ్రీను,ఉప సర్పంచ్ వినోద్‌కుమార్,జానకిరాములు,సైదులు, సాయిలు, వెంకన్న, అశోక్,పెద్దనర్సయ్య,లింగయ్య, వెంకన్న,చిన్ననర్సయ్య రత్తయ్య, భిక్షం, మదన్, శకిన్,సుధాకర్,చంటి,సైదులు,సురేష్,నవీన్,తేజ,భిక్షపతి పాల్గొన్నారు.

ఆశాలకు ఎగ్జామ్ రద్దు చేయాలి

- కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలి
- యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు

పి.జయలక్ష్మి

నవతెలంగాణ- నల్లగొండ



18 ఏండ్లుగా ఆశా వర్కర్లుగా పని చేస్తున్న వారికి ఎగ్జామ్ పెట్టి తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించడం దుర్మార్గమని, వెంటనే ఎగ్జామ్ రద్దు చేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నల్లగొండ జిల్లాకేంద్రంలోని దొడ్డికొమురయ్య భవనంలో ఆ యూనియన్ నల్గొండ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం డి.మహేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ అనేక ఏండ్ల నుండి రాష్ట్రంలో ఆశా వర్కర్లు పేద ప్రజలకు అనేక రకాల ఆరోగ్య సేవలు అందిస్తున్నారన్నారు. ఆసుపత్రిలో డెలివరీలు చేయించడం, మాత శిశు మరణాలను తగ్గించడంలో ఆశాలు వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఇంత పనిచేస్తున్న ఆశాలను మాత్రం కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సంవత్సరాల తరబడి నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ ,ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధత సౌకర్యాలు ఏమి ఇప్పటివరకు కల్పించలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశాలకు ఎగ్జామ్ నిర్వహించి ఉత్తీర్ణత సాధించని వారిని ఇంటికి పంపాలని నిర్ణయం చేసిందన్నారు. ఇది ఆశాలను కించపరచడంతో పాటు ఆశాల సీనియార్టీని తగ్గించి ఉద్యోగ భద్రత లేకుండా చేయడం తప్ప మరొకటి కాదన్నారు. .ఆశాలకు నష్టం కలిగించే ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని పెరుగుతున్న ధరలకనుగుణంగా కనీస వేతనం 18 వేల రూపాయలకు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. జూన్ 5న ఆశా డే సమావేశాల సందర్భంగా పీహెచ్‌సీల ముందు, 12న కలెక్టరేట్ ఆఫీస్ ఎదుట నిర్వహించే ధర్నాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆ యూనియన్ జిల్లా నూతన కమిటీని 25 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా చినపాక లక్ష్మీనారాయణ, అధ్యక్షులుగా డి.మహేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా తవిటి వెంకటమ్మ కోశాధికారిగా జె.వసంత, ఉపాధ్యక్షులుగా రమావత్ కవిత, బి సుజాత, సహాయ కార్యదర్శిలుగా టి.పార్వతమ్మ, కమిటీ సభ్యులుగా సిహెచ్ .మమత ,ఎస్.జయమ్మ ,సిహెచ్.ధనలక్ష్మి ,నిమ్మల నాగమ్మ, ఎస్.విజయ, ఏ.పద్మ, డి.ఇందిరా కోరే లలిత పి.వెంకటమ్మ వి.పార్వతమ్మ, భూపతి రేణుక, పుట్టల విగ్నేశ్వరి ,భాగ్యమ్మలను ఎన్నుకున్నారు.



మల్లేశంను పరామర్శించిన బిక్షమయ్య గౌడ్

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ , ఆలేరు పట్టణ బీఆర్ ఎస్ అధ్యక్షులు పుట్ట మల్లేష్ రెండు రోజుల నుండి అనారోగ్యంతో సికింద్రాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా మంగళవారం ఆస్పత్రి వద్ద పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. తొందరగా కోలుకోవాలని కోరారు.



పెట్రోల్‌బంక్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ధర్నా

నవతెలంగాణ-నకిరేకల్

పెట్రోల్ వినియోగదారులపై అకారణంగా చేయి చేసుకున్న పెట్రోల్ బంక్ సిబ్బంది, యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మండలంలోని నోముల గ్రామ పెట్రోల్ బంకు ముందు వల్లభాపురం గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ మధ్యాహ్నం వల్లభాపురం గ్రామానికి చెందిన భీమనబోయిన ప్రసాద్, వెంకటేశ్వర్లు పెట్రోల్ కోసం బంకుకు రాగా సిబ్బంది, వినియోగదారుల మధ్య ఫోన్ పే విషయంలో జరిగిన వాగ్వివాదం తీవ్రస్థాయికి చేరుకుంది దీంతో సిబ్బంది వినియోగదారులు దాడులు చేసుకోగా ఈ దాడుల్లో భీమనబోయిన ప్రసాద్ తలకు బలమైన గాయాలై హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఇదే విషయాన్ని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా నేటికీ కేసు నమోదు చేయలేదని వాపోయారు. వెంటనే కేసు నమోదు చేసి బంకు సిబ్బంది, యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోతే ఆందోళన విరమించేది లేదని బిస్మించి కూర్చున్నారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి గ్రామస్తులను సముదాయించి నకిరేకల్ స్టేషన్ కు తీసుకెళ్లారు. పోలీస్ స్టేషన్ ముందు కూడా తమకు న్యాయం చేయాలని కొద్దిసేపు ధర్నా నిర్వహించారు. అనంతరం స్టేషన్ లో సీఐ రాఘవరావుతో మాట్లాడి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాద లక్ష్మీనారాయణ, భీమనబోయిన వెంకటేశ్వర్లు, నిమ్మల సైదులు, తీర్పారి శివయ్య, ముచ్చపోతుల వెంకటేష్, భీమనబోయిన లక్ష్మమ్మ మాదా లక్ష్మీ, ఎడ్ల శివమ్మ, తీర్పారి సరిత తదితరులు పాల్గొన్నారు.

మతసామరస్యం, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమిద్దాం

నవతెలంగాణ-నల్లగొండ

మతసామరస్యం, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమిద్దాం అని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సలీం అన్నారు. మంగళవారం సీఐటీయూ నల్లగొండ పట్టణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో బీజేపీ కార్పొరేట్ విధానాలు- మతోన్మాదము కార్మిక వర్గ ఐక్యత అంశంపై నల్లగొండ పట్టణ ఎగుమతి దిగుమతి హమాలీ యూనియన్ (సిఐటియూ) కార్యాలయంలో సెమినార్ జరిగింది. సెమినార్ కు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బిజెపి అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాల వల్ల అన్ని రంగాల ప్రజానీకంపై తీవ్ర ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. మతోన్మాద చర్యల వల్ల కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులకు గురైందని ,కులం పేరుతో మతం పేరుతో ప్రాంతం పేరుతో విభజించు పాలించనే రకంగా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. కార్మికులకు రోజుకు కనీస వేతనం 178 రూపాయలుగా నిర్ణయించిందని, ఎనిమిది గంటల పనిని 12 గంటలకు పెంచిందని ,కార్మిక చట్టాలను మార్చి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా లేబర్ కోడ్స్ ను తెచ్చిందని, ఈ రకంగా కార్మిక వర్గంపై దాడికి పాల్పడిందని అన్నారు. 460 రూపాయలు ఉన్న గ్యాస్ బండ 1260 రూపాయలకు పెంచిందని, నిత్యావసర సరుకుల ధరలు ఎన్నో రేట్లు పెరిగాయన్నారు. దీనికి వ్యతిరేకంగా సమైక్యంగా కార్మిక వర్గం మొత్తం పోరాటాల కుసిద్ధం కావాలని రాబోయే సాధారణ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు.సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల వల్ల కార్మికులు రోజురోజుకు నిరుపేదలుగా మారుతున్నారని స్కీం వర్కర్లను, ప్రైవేటీకరించాలని ఇప్పటికే ప్రభుత్వం పూనుకుందని ఆయన విమర్శించారు. రాబోయే కాలంలో విస్తృతంగా హమాలి, భవనిర్మాణ కార్మికుల ,మునిసిపల్, అంగన్వాడి ఆశాలపై సమస్యల పైన ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు బొరేశు మారయ్య అధ్యక్షతన జరిగిన సెమినార్ లో యూనియన్ నాయకులు రవి, నాగరాజు ,వెంకన్న, సతీష్ పాల్గొన్నారు.



అకాలవర్షంతో నిండిన డ్రయినేజీలు

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ పట్టణంలో మంగళవారం ఉదయం అకాల వర్షం కురవడంతో డ్రయినేజీలు నిండి నీరంతా రోడ్లపైకి వచ్చింది.మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నర్సింహ, కమిషనర్ వెంకటయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ జాఫర్ అలీ నిండిన డ్రయినేజీలను పరిశీలించి వెంటనే మరమ్మతులు చేపట్టారు.ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు చర్యలుచేపట్టారు. డ్రయినేజీలో ప్లాస్టిక్ కవర్లు, డబ్బాలు, సీసాలు, వేయడం వల్ల వర్షాలు రావడంతో అవి అడ్డు తగిలి నీళ్లు రోడ్లపైకి వచ్చాయన్నారు.వెంటనే సిబ్బందిని అప్రమత్తం చేసి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.



వరి కొనుగోలుకేంద్రాన్ని పరిశీలించిన తహసీల్దార్

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలంలోని ఎర్రగండ్ల పల్లి వరి కొనుగోలుకేంద్రాన్ని మంగళవారం తహసీల్దార్ వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడిసిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్యపడవద్దన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాంతమ్మ, వెంకటయ్య, రైతులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



అమరుల త్యాగాలను అవమానిస్తున్న ప్రతిపక్షాలు

- రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డివి తెలివి తక్కువ మాటలు
- ప్రగతి స్ఫూర్తిని చాటేలా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు
- దశాబ్ది ఉత్సవాల్లో ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు ఉద్యమ స్ఫూర్తితో విజయవంతం చేయాలి
- విలేకర్ల సమావేశంలో శాసనమండలిచైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



ప్రజల పోరాటాలు, అమరుల బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అవతరణ దినోత్సవాలు అవసరమా అంటూ ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలు అమరుల త్యాగాలను అవమానించడమే అని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతి స్ఫూర్తిని సర్వత్రా చాటేందుకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం సంకల్పించిందని అన్నారు. తెలంగాణ సాధన ఉద్యమనేతగా ఉద్యమ ఆకాంక్షలు తెలిసిన నాయకుడిగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా లక్షన్నర ఉద్యోగాలు నియమించిందని, మరో 80వేల ఉద్యోగ నియామక ప్రక్రియ కొనసాగిస్తుందన్నారు. టీఎస్పీఎస్సీ పేపర్ల లీకేజీ తో కొంత నియామక ప్రక్రియ ఆలస్యమైనా లక్ష్యం మేరకు ఉద్యోగ భర్తీ ప్రక్రియ కొనసాగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి ఏదో ఒక ప్రభుత్వం పథకం ఫలాలు అందించేలా నేడు కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. రైతులకు సాగునీటి వసతి, పెట్టుబడి సహాయం, పంట కొనుగోలు, భీమా పథకాలతో దేశంలో ఏ రాష్ట్రంలో లేని రీతిలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం రైతు ప్రభుత్వంగా నిలబడిందన్నారు.ప్రభుత్వ ఉద్యోగులకు, ఆశ, అంగన్వాడి వర్కర్లకు సైతం దేశంలో ఏ రాష్ట్రంలో లేని రీతిలో వేతనాలు అందుతున్నాయన్నారు. దేశానికి దిక్సూచిలా, తలమానికంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వ పథకాలు కొనసాగుతుండగా, రాజకీయ దురుద్దేశంతో ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయన్నారు.అధికారంలోకి రాబోయేది మేమంటే మేమే అంటూ కాంగ్రెస్, బిజెపిలు కంటున్న పగటి కలలు మరోసారి కల్లలు కాక తప్పదన్నారు. రాష్ట్ర ప్రజలు సీఎం కేసీఆర్ పాలనయే శ్రీరామ రక్షగా భావిస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి దశాబ్ది ఉత్సవాలు అవసరం లేదంటూ తెలివి తక్కువగా మాట్లాడుతున్నారన్నారు.కేంద్రం సహకరించకపోయిన రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు జరిపించి కేసీఆర్ ప్రభుత్వం రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తుంటే కాంగ్రెస్ నేత వెంకట్ రెడ్డి విమర్శలు చేయడం సరికాదన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ కు రానున్న ఎన్నికల్లో ఒక సీటు కూడా రాదని మళ్లీ 12 స్థానాల్లోనూ బిఆర్ఎస్ విజయం సాధిస్తుందన్నారు.తన కుమారుడు అమిత్ రెడ్డి పోటీ ఎక్కడ పోటీ చేస్తారన్న దానిపై సీఎం కేసీఆర్ నిర్ణయిస్తారన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు అంతా ఉద్యమ స్ఫూర్తితో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



వరి కొనుగోలుకేంద్రాల వద్ద తడిసిన ధాన్యం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలంలోని శివన్నగూడ,నామాపురం, మర్రిగూడ,ఎర్రగండ్లపల్లి, కుదభక్షపల్లి వరి కొనుగోలుకేంద్రాల వద్ద మంగళవారం కురిసిన భారీ వర్షం కారణంగా వరి ధాన్యం తడిసి ముద్దైంది.వారం రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో కొనుగోలుకేంద్రాల వద్ద నీరు నిలవడం మూలంగా,వడ్ల రాసుల కింది భాగంలో మొలకలు వచ్చాయని రైతులు గగ్గోలు పెడుతున్నారు.సరైన సమయంలో ధాన్యం కొనుగోలు జరపకుండా అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తడిసి మొలకెత్తిన కూడ ప్రతి ధాన్యపు గింజను మద్దతు ధరకే ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు.



ఫర్టిలైజర్ దుకాణాలు ఆకస్మికంగా తనిఖీ

నవతెలంగాణ- చండూర్

మండలంలోని విత్తనాల దుకాణాలను విజిలెన్స్ , ఎన్ఫోర్స్మెంట్, నల్లగొండ టీం డి . మహేష్ ,సీఐ షేక్ గౌస్, , స్థానిక మండల వ్యవసాయ అధికారి పి .మల్లేష్ తో కలిసి మంగళవారం తనిఖీలు చేశారు. దుకాణాల్లో పత్తి, వరి విత్తనాలకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్లు ,బిల్లులు, పిసీలు ఇతర దస్త్రాలను పరిశీలించారు. ఈ తనిఖీలలో స్టాకు, ధరల పట్టిక సరిగ్గా రాయనందుకు, పిసీలు సరిగ్గా లేనందున శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్, జనరల్ మర్చంట్స్ సీడ్స్, శ్రీ మల్లికార్జున ఫర్టిలైజర్ ,సీడ్స్ దుకాణదారులకు నోటీసులు ఇచ్చి వాటిని సరి చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కే .నిఖిల్ ,వెంకట్ రెడ్డి పిసి ,విజిలెన్స్ పాల్గొన్నారు.

కౌలతలతో సంబంధం లేకుండా చట్టం ప్రకారం కూలి చెల్లించాలి

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉపాధిహామీలో పని చేస్తున్న కార్మికులకు కొలతలతో సంబంధం వేతానాలు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం మిర్యాలగూడ మండలంలోని గూడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని బండ తూర్పుతండా,ఆజ్మీర్‌తండాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కార్మికుల సమస్యలను అడిగి



తెలుసుకున్నారు.అధికారుల పర్యవేక్షణ లోపించడం మూలంగా ఉపాధి కార్మికులు పని వద్ద అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.వ్యవసాయ కార్మిక సంఘాలు అనేక పోరాటాలు చేయడం మూలంగా యూపీఏ-1 ప్రభుత్వం ఉపాధిహామీ చట్టాన్ని కమ్యూనిస్టుల ఒత్తిడితో ఈ చట్టాన్ని తీసుకొచ్చిందని, తద్వారా ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న వ్యవసాయ కార్మికులకు వేతనాలు పెరిగాయని అట్లాగే పడవగా ఉన్న భూములన్నీ సేద్యంలోకి వచ్చాయన్నారు.ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర కుట్రపన్నిందని విమర్శించారు.చేసిన పనులకు నెలలతరబడిగా డబ్బులు రావడం లేదన్నారు.బడ్జెట్‌లో కోత విధించడం అంటే అందరికీ పని కల్పించే బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం తప్పుకోవడమేనన్నారు. కూలీలకు పని దినాలను తగ్గించడం కోసం కొత్త విధానాలను ముందుకు తీసుకొస్తున్నదన్నారు.కూలీల జాబు కార్డు. ఆధార్ కార్డు. బ్యాంక్ అకౌంట్. ఫోన్ నెంబర్లను లింకు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు ఇచ్చిందని, పని ప్రదేశంలో ఉదయం ఏడు గంటలకు సాయంత్రం ఐదు గంటలకు రెండు సార్లు పొటోలు దిగి ఆన్‌లైన్, అప్‌లోడ్ చేస్తేనే వేతనాలు ఇస్తామని చెబుతుందన్నారు.ఈ కొత్త విధానాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై జూన్ 5న రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పిల్లుట్ల సైదులు, జటావత్ రవినాయక్,జిల్లా సహాయ కార్యదర్శి గండమల్ల రాములు,బొడ్డు బాలసైదులు, సంఘం అజ్మీర్ తండా అధ్యక్షులు అజ్మీర్ రమేష్, కార్యదర్శి అజ్మీర్‌రాంబాబు, బండ తూర్పుతండా అధ్యక్షులు ఏ.సరోజ, కార్యదర్శి ఏ.హుస్సేన్, నాయకులు బి .కృష్ణవేణి, ఏ.పార్వతి, అజ్మీర్‌వెంకన్న, అజ్మీర్ లలిత, అజ్మీర్ లక్ష్మానాయక్ పాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ ఎలక్ట్రిసిటీ ఉద్యోగి ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు ఏర్పుల జనార్దన్ తండ్రిగారైన ఏర్పుల చిన్న రాములు(70) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు.మృతదేహంపై ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం మిర్యాలగూడ డివిజన్ నాయకులు పూలమాలలేసి నివాళులర్పించారు.కుటుంబసభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మాడుగుల శ్రీనివాస్,కొత్తపల్లి బాబురావు, కవి, గాయకులు, ఉపాధ్యాయులు రావిరాల అంజయ్య గుడిపాటి శ్రీరాములు,డి.వెంకటరత్నం, పేరపాక కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



వేముల వీరేశం బర్త్‌డేకు భారీ ఏర్పాట్లు

- హైదరాబాద్ నుంచి నకిరేకల్‌కు కార్లతో భారీ ర్యాలీ
- బైక్‌లతో పట్టణంలో ర్యాలీ
- 30 వేల మందితో సభ..
- నకిరేకల్ నియోజకవర్గవ్యాప్తంగా భారీగా వెలుస్తున్న అభిమానుల కటౌట్లు,ఫ్లెక్సీలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి, నకిరేకల్.

ఉద్దీపన ఫౌండేషన్ చైర్మెన్, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదిన వేడుకలను నకరేకల్ నియోజకవర్గ వ్యాప్తంగా జరిపేందుకు అభిమానులు కార్యకర్తలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.జూన్ ఒకటో తేదీన నకిరేకల్ పట్టణంలోని కనకదుర్గమ్మ దేవస్థానం ఎదురుగా ఖాళీ ప్రాంగణంలో జన్మదిన వేడుకలు నిర్వహించేందుకు రెండు రోజులుగా సన్నాహాలు చేస్తున్నారు. కార్యకర్తలు, అభిమానులు ఇప్పటికే నియోజవర్గ వ్యాప్తంగా వచ్చే అభిమానుల కోసం ఎలాంటి లోటుపాట్లు లేకుండా అందరికీ వేడి నుంచి ఉపశమనం పొందే విధంగా భారీగా పెడల్స్‌తో సభా వేదిక ఏర్పాటు చేస్తున్నారు.

హైదరాబాద్ నుంచి నకిరేకల్‌కు కార్లతో భారీ ర్యాలీ..

నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అభిమానులు జూన్ ఒకటో తేదీన హైదరాబాద్ నుంచి ఒకేసారి కార్లతో నకిరేకల్ పట్టణానికి ప్రదర్శనగా చేరుకోవడానికి. సన్నాహాలు చేస్తున్నట్లు అభిమానులు పేర్కొంటున్నారు.గతంలో ఎన్నడు కనివిని ఎరుగని రీతిలో ఈ దఫా జన్మదిన వేడుకలు జరపాలని సంకల్పంతో భారీ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొంటున్నారు.ఈ జన్మదినం వేడుకలు రానున్న ఎన్నికలపై ప్రభావం చూపుతాయని వారు పేర్కొంటున్నారు.

పట్టణంలో బైక్‌ర్యాలీ

జూన్ 1న జరగనున్న వేముల వీరేశం జన్మదిన వేడుకలకు నకిరేకల్ నియోజకవర్గ వ్యాప్తంగా వస్తున్న రానున్న అభిమానులతో నకిరేకల్ పట్టణంలో బైక్‌లతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించాలని అభిమానులు సన్నాహాలు చేస్తున్నారు.ఇప్పటికే







నియోజకవర్గంగా ప్రత్యేకంగా గ్రామాల వారీగా సమావేశాలు పెట్టుకుని సన్నాహాలు చేస్తున్నట్టు సన్నిహితులు పేర్కొంటున్నారు

30 వేల మందితో సభ..

రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని వేముల వీరేశం అభిమానులు భారీ ఎత్తున జన్మదిన వేడుకలను జరపాలని దీనికోసం నకిరేకల్ పట్టణంలో 30 వేల మందితో సభ జరిపే విధంగా సన్నాహాలు చేస్తున్నారు.దీనికోసం ఇప్పటికే సభ ప్రాంగణం, భోజన వసతి, మహిళల కోసం ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేస్తున్నారు.

నకిరేకల్ నియోజకవర్గ వ్యాప్తంగా భారీగా వెలుస్తున్న అభిమానుల కటౌట్లు ఫ్లెక్సీలు..

నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని 110 గ్రామాల్లో వేముల వీరేశం అభిమానులు భారీగా కటౌట్లు ఫ్లెక్సీలు ఏర్పాట్లు చేస్తూ అభిమానాన్ని చాటుకుంటున్నారు.ప్రతి గ్రామంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు మండల కేంద్రాల్లో భారీగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకునే విధంగా ప్రణాళిక రూపొందించుకున్నట్టు అభిమానులు తెలిపారు.



నేల ఆరోగ్య పరిరక్షణ అందరి భాద్యత

నవతెలంగాణ-పెన్‌పహాడ్

నేల ఆరోగ్య పరిరక్షణ అందరి భాద్యత అని గడ్డిపల్లి కేవీకే మృత్తిక శాస్త్రవేత్త ఏ.కిరణ్ తెలిపారు.మండల పరిధిలో గల సింగారెడ్డిపాలెం మట్టి నమూనా సేకరించే విధానం, వాటి ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగం గురించి మంగళవారం అవగాహన కల్పించారు.మే మూడో వారం నుండి జూన్ 5వ తేదీ వరకు గడ్డిపల్లి కృషి విజ్ఞానకేంద్రంలో నేల ఆరోగ్య పరిరక్షణ పర్యావరణకు మేలు అనే అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. రైతులు నేల పోషక సామర్థ్యాన్ని తెలుసుకోవడం వలన ఏ నేలలో ఏ పంట వేస్తే బాగా పెరిగి మంచి దిగుబడులు వస్తాయో తెలుసుకొని మంచి దిగుబడులు ఇచ్చే పంటను పండించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు.భూసార పరీక్ష ద్వారా నేలలో ఏ పోషకాలు తగ్గినాయో ఆ పోషకాలను మాత్రమే నేలకు అందించడం వలన పంట మంచి దిగుబడిని అందించడమే కాక నేలకు అందించే పోషకాల ఖర్చును బాగా తగ్గించుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన శాస్త్రవేత్త సీహెచ్.నరేష్, రైతులు వెంకన్న, చంద్రశేఖర్, కోటయ్య, ఎల్లయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలపై ఎంఈఎఫ్ నిరంతర పోరాటం

నవతెలంగాణ-కోదాడరూరల్

ఉద్యోగుల సమస్యలపై ఎంఈఎఫ్ నిరంతర పోరాటం చేస్తుందని ఎంఈఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం పట్టణంలోని ఎమ్మెస్ కళాశాల ఆవరణలో ఎంఈఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లెనిన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని అదేవిధంగా గ్రామాల్లో మాదిగ విద్యార్థుల విద్య పట్ల చైతన్యం కలిగించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాలన్నారు.ఎస్సీ వర్గీకరణ సాధనకు మందకృష్ణ మాదిగ ఇచ్చే ఆదేశాలకు అనుగుణంగా సంఘం సభ్యులు పనిచేయాలన్నారు.రేపు మునగాల మండలంలో



మహానయులైన అంబేద్కర్, జగ్జీవన్‌రామ్, మహాత్మాపూలే,బుద్ధుడు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ హాజరవుతున్న సందర్భంగా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పట్టణంలో ఎంఈఎఫ్ సభ్యత్వ నమోదు, సంఘ కార్యాలయ ఏర్పాటువంటి అంశాలపై తీర్మానం చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ఏపూరి పర్వతాలు, నియోజకవర్గ నాయకులు పులి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి పాతకోట్ల ప్రకాష్, అన్నేపంగు లచ్చయ్య, వీరభద్రం, గంధం రంగారావు, గంధం బుచ్చారావు, ఇరుగు కిరణ్, భిక్షపతి, వెంకటేశ్వర్లు, తమలపాకుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఏం సాధించారని దశాబ్ది ఉత్సవాలు

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్



నవతెలంగాణ-తుంగతుర్తి

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఏం సాధించిందని దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ మండిపడ్డారు.మంగళవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో ఏ ఒక్క వర్గమైనా సంతోషంగా ఉందా? దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తారా? ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చకుండా, కెసిఆర్ పాలనపై, అవినీతిపై ప్రజల దృష్టి పడకుండా ఉండేందుకే, ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ జిమ్మిక్కులు అని ధ్వజమెత్తారు.ఇటీవల కురిసిన అకాల వర్షాలకు ఎంతో మంది రైతులు ఆర్థికంగా నష్టపోయారని, రైతులకు పరిహారం ప్రకటించి రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ అకౌంట్‌లో డబ్బులు పడలేదన్నారు.రాష్ట్రంలో ఒకటవ తేదీన జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉన్నదని,అయినా ప్రజల సొమ్ము దుర్వినియోగం చేస్తూ రాష్ట్రంలో కోట్ల రూపాయలతో దశాబ్ది ఉత్సవాలను నిర్వహించడం ఎందుకన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం,మంత్రులు,అధికార పార్టీ ఎమ్మెల్యేలు తప్ప ఎవరు బాగుపడలేదని అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలన్నీ ఎందుకు నెరవేర్చలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,నిరుద్యోగ భృతి, మూడెకరాల భూమి, రుణమాఫీ,ఉద్యోగాల భర్తీ ఏమైందని,చివరకు పరీక్షల లీక్ పేరుతో చదువుకున్న నిరుద్యోగుల భవిష్యత్‌ను నాశనం చేశారని విద్యార్థులు కూడా ఆందోళన చేస్తున్నారన్నారు.మరి కేసీఆర్ పాలనలో ఏ వర్గం సంతోషంగా ఉందో చెప్పాలని,దశాబ్ది ఉత్సవాలు ఏం సాధించినందుకో చెప్పాలని డిమాండ్ చేశారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు

నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని ఎంఈఓ సలీంషరీఫ్ అన్నారు.మంగళవారం పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్యఫంక్షన్‌హాల్‌లో విజయీభవ ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనపరిచిన ప్రభుత్వ,ప్రయివేట్ విద్యార్థులుకు నిర్వహించిన ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవంలో ఆయన మాట్లాడారు.విద్యార్థి దశలోనే వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే ఆత్మవిశ్వాసం, ప్రేరణ కలిగి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు.విద్యార్థులు విద్యతో పాటు సమాజంపై అవగాహన కలిగి ఉండి అన్ని రంగాల్లో రాణించాలన్నారు. విజయీభవ ట్రస్ట్ ఆధ్వర్యంలోప్రతి సంవత్సరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించి



వారికి పురస్కారాలు అందజేయడం పట్ల ట్రస్ట్ అధ్యక్షులు చారుగండ్ల రాజశేఖర్‌ను ఈ సందర్భంగా వారు అభినందించారు.అనంతరం 125 మంది విద్యార్థులకు మెమెంటో, ప్రశంసాపత్రాలు అందజేశారు.కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల వారి సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి ఇరుకుల్లా చెన్నకేశవరావు, ట్రస్ట్ ప్రధానకార్యదర్శి వంగవీటి లోకేష్, పైడిమర్రిరామారావు, బడుగులసైదులు, బండారు శ్రీనివాసరావు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



బాలికల పట్ల వివక్ష చూపొద్దు

నవతెలంగాణ-తిరుమలగిరి

బాలికల పట్ల వివక్షతను చూపరాదని, అబ్బాయిలు,అమ్మాయిలు సమానమే అని, సమాజములో అందరూ ఒకటేనని, ఆడామగా భేదం చూపరాదని, ఆడపిల్లలను తక్కువగా చూడటం సరైనది కాదని కమ్యూనిటీ హెల్త్ అధికారి బిచ్చునాయక్ అన్నారు.మార్పు సొసైటీ ఆధ్వర్యంలో కస్తూరి ఫౌండేషన్,దళిత ఉమెన్ కలెక్టివ్ వారి సహకరంతో తిరుమలగిరి మండలం మాలిపురం గ్రామంలో జరిగిన లింగవివక్ష, బాల్యవివాహాల నిర్మూలన పై అవగాహన కల్పించి బాలిక కమిటీలను ఏర్పాటు చేశారు.అనంతరం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అబ్బాయి అమ్మాయి సమానమే అని, భేదాలు చూపరాదన్నారు.బాలికలు ఆరోగ్యా సూత్రాలను అనుసరించాలన్నారు.ఈ సందర్భంగా కస్తూరి ఫౌండేషన్ అందించిన శానిటరీ నాపికిన్స్‌ను అందజేశారు. ఆరోగ్య సమస్యలు వుంటే వెంటనే తమకు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్పు సొసైటీ బాధ్యులు పోరెల్ల విప్లవకుమార్, ఆరోగ్య శాఖ సూపర్‌వైజర్లు స్వరూపకుమారి, రామచంద్ర, ఏఎన్ఎం లలిత, అంగన్వాడీ కార్యకర్తలు, పద్మ,చంద్రకళ, నస్రీన్, ఆశాకార్యకర్తలు చైతన్య, రజిత, స్వరూప, కళమ్మ, మెప్మా ఆర్పీ విమల, ఐకేపీ శారద తదితరులు పాల్గొన్నారు.అనంతరం కిషోరబాలికల కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా పావని, ఉపాధ్యక్షురాలిగా రష్మిల, పూజితలను, కార్యదర్శులుగా నాగేశ్వరి, కోశాధికారి మహేశ్వరిలతో కమిటీని ఏర్పాటు చేశామన్నారు.

గీత బీమా దరఖాస్తు గడువు పొడిగించాలి

నవతెలంగాణ-నూతనకల్

గౌడ కులస్తులకు, గీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న గీతబీమా దరఖాస్తు గడువును పొడిగించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు బిక్కి బుచ్చయ్యగౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.గౌడ కులస్తులకు బీమా పథకం వివరాలను ఎక్సైజ్ శాఖ అధికారులు వివరించకపోవడంతో అవగాహన కలగలేదని ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు ప్రతి గ్రామం తిరిగి గౌడ కులస్తులకు బీమా పథకం పట్ల అవగాహన కల్పించి బీమా దరఖాస్తుకు కావాల్సిన జీరాక్స్ పత్రాలను తీసుకోవాలని కోరారు.అవగాహన కల్పించకుండానే గడువు ముగిస్తే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.గడువు పొడిగించకుంటే గౌడకులస్తులు పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని గుర్తు చేశారు.

ఘనంగా సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాకేంద్రంలో మంగళవారం పలుచోట్ల సీఐటీయూ జండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి.స్థానిక కార్యాలయంలో జెండాను మున్సిపల్ కార్మికురాలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.రాంబాబు, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2014 నుండి ఇప్పటివరకు కార్మికుల పోరాడు సాధించుకున్న చట్టాలను కుదించి కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన నాలుగు లేబర్ కోడులను తెచ్చిందని విమర్శించారు. దీని ద్వారా కార్మికులు సాధించుకున్న చట్టాలను కోల్పోయి హక్కులకు బంగం ఏర్పడిందన్నారు.సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన మోడీ కోట్లాది మంది కార్మికుల, ఉద్యోగుల ఉద్యోగాలను తొలగించి ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఆదానీ ,అంబానీ ఆస్తులను వందల రెట్లు పెంచి శతకోటీశ్వర స్థానంలో మోడీ ప్రభుత్వం చేసిందని ధ్వజమెత్తారు. మోడీ దేశాన్ని కులమతాల పేరు మీద చీల్చి మను వాద సిద్ధాంతం తీసుకొచ్చి దేశాన్ని హిందూ దేశంగా మార్చి భారత రాజ్యాంగానికి తూట్లుపరిచే విధంగా చేస్తున్నారని ఆరోపించారు.రానున్న కాలంలో బీజేపీ అనుసరిస్తున్న మనవాద కార్పొరేట్ అనుకూల విధానం వ్యతిరేకంగా కార్మికులందరూ ఐక్యంగా ఉద్యమించాలన్నారు..రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం 73 షెడ్యూల్ పరిశ్రమల వేతన సవరణ జీవోను అమలు చేయకుండా జాప్యం చేస్తుందన్నారు.గ్రామ పంచాయతీ మున్సిపల్ ఐకెపి ఉద్యోగుల వేతనాలు పెంచాలన్నారు.ఐకేపీ, వీవోఏల సమ్మెను విరమింపజేసి



హుజూర్‌నగర్‌లో..

కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు.ఈ సందర్భంగా పట్టణంలో వైద్య కళాశాల సిబ్బంది, ఎల్ఐసీ సిబ్బంది, హమాలీలు వివిధ యూనియన్లు సీఐటీయూ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం.శేఖర్, ఆర్టీసీ రీజినల్ సెక్రెటరీ బత్తుల సుధాకర్,సీఐటీయూపట్టణ కన్వీనర్ మామిడి సుందరయ్య, వల్లపుదాసు సాయికుమార్, ప్రభుత్వ మెడికల్ కాలేజీ యూనియన్



సూర్యాపేటలో...

నాయకులు శ్రీను, ఎల్ఐసీ యునియన్ అధ్యక్షులు రామన్న, సంజీవ, నరేష్, పాషా, హమాలీ కార్మికులు బద్రు, చంద్రయ్య, సత్తనాయక్, లింగా, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

హుజూర్‌నగర్‌టౌన్: మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు కార్మికులు, కర్షకులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు.అనేక లేబర్‌కోడ్‌లను కుదింపు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తెరమీదకు తెచ్చి కార్మికులకు అన్యాయం చేస్తున్నారన్నారు.కరోనాకాలంలో డాక్టర్స్ తర్వాత మున్సిపల్ గ్రామపంచాయతీ కార్మికులను దేవుళ్ళుగా కొనియాడిన ప్రభుత్వం ప్రస్తుతం మున్సిపల్ కార్మికులపై పనిభారం పెంచుతూ కనీసవేతనం అమలు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులను తగ్గించి అధిక పనిభారం మోపుతున్నారన్నారు.పట్టణ ప్రజలకు అనుగుణంగా కార్మికుల్ని నియమించాలని కోరారు.పెండింగ్ బిల్లులకు వెంటనే నిధులు కేటాయించి ప్రతినెలా వేతనాలు, అలవెన్సులు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల అధ్యక్షురాలు కస్తాల ముత్తమ్మ, కుమారి, దేవకరణ,సైదులు, కాశయ్య,వీరబాబు, నగేశ్, చంద్రమ్మ, పార్వతి, సైదమ్మ, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి: మండలకేంద్రంలో సీఐటీయూ జెండాను ఆ సంఘం కన్వీనర్ ఎస్‌డీ.రస్మియా జెండాను ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో మంగళపల్లి మైసయ్య,కోలా గుర్వారెడ్డి, నర్సింహారెడ్డి, మంగళపల్లి ముత్యం,కందుకూరి సైదులు, తుపాకులగురవయ్య భూక్యా సైదా, సత్తారాపు జయరాజ్, కందుకూరు వెంకటేశ్వర్లు, మంగళపల్లి సైదులు, పూలనాగరాజు, వీరజానకి, లింగమ్మ,గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: కార్మికుల చట్టాలను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ విమర్శించారు.మండలకేంద్రంలో సీఐటీయూ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షులు కోట సైదులు, ఒగ్గు నాగయ్య, జానయ్య, శంకర్,కత్తిఉపేందర్, బక్కయ్య, షేక్ సైదులు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్: దేశంలో రాష్ట్రంలో సంఘటిత అసంఘటితరంగా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ జెండా అండగా ఉంటుందని సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకట్‌నారాయణ కోరారు.పట్టణంలో సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కూరగాయల మార్కెట్‌లో జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, దాసరి శ్రీనివాస్,



తుంగతుర్తిలో..

కార్మికులు సత్తిరెడ్డి, శరబందర్‌రెడ్డి, శ్రీను, రాంబాబు, వెంకన్న, ఉపేందర్,సైదులు,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

మోతె: మండలకేంద్రంలో సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘంమండలఅధ్యక్షులు సైదులు,ఎస్.రంగయ్య, ఎస్.సైదులు, లింగయ్య, వెంకన్న, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

తుంగతుర్తి: కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేసేది సీఐటీయూ మాత్రమేని బిల్డింగ్ వర్కర్స్ రాష్ట్ర కార్యదర్శి కోటంరాజు అన్నారు.తుంగతుర్తి డివిజన్ కేంద్రంలోని బిల్డింగ్ వర్కర్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్, సహాయ కార్యదర్శి ఎలుక సోమయ్య, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మల్లెపాక నగేష్, కార్యదర్శి మన్సూర్ అలీ, రమేష్, ప్రభాకర్, అబ్బాస్ కొమురయ్య, శేఖర్ , శివ, గడ్డంఎల్లయ్య, ఫకీర్,ఖాశీం, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

సత్తా చాటిన గోవిందపురం పాఠశాల విద్యార్థులు



నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఐదో తరగతి గురుకుల ప్రవేశ పరీక్షల ఫలితాల్లో ఎంపీపీఎస్ గోవిందపురం పాఠశాల విద్యార్థులు తమ సత్తా చాటారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మా భాష మంగళవారం తెలిపారు.పరీక్షలకు పాఠశాల నుండి 19 మంది విద్యార్థులు హాజరుకాగా 15 మంది విద్యార్థులకు సీట్లు వచ్చాయన్నారు.సీట్లు సాధించిన విద్యార్థులకు,వారికి సహాయసహకారాలు అందించిన 8,9 వార్డుల కౌన్సిలర్స్ సౌజన్య ధనమ్మలకు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మెన్ శైలజకు, ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేసిన దాతలకు, ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.సీట్లుసాధించిన విద్యార్థులను ఎంఈఓ భూక్యా సైదానాయక్, ఎఫ్ఎల్ఎన్ మోడల్‌అధికారి బీరెల్లి శ్రీనివాసరెడ్డి,సీఆర్పీ సైదులు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గొట్టే శ్రీనివాస్, ఆర్.శ్రీనివాసులు పాల్గొన్నారు.

బీజేపీ అరాచకాలను ఖండించండి

- రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు

నవతెలంగాణ-కోదాడరూరల్

త్రిపురలో బీజేపీ ప్రభుత్వం అరాచకాలను ప్రతిఒక్కరూ ఖండించాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరావు పిలుపునిచ్చారు.మంగళవారం పట్టణంలో రైతుసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.త్రిపురలో బీజేపీ ప్రభుత్వం రైతుసంఘం నాయకులపై, కార్యకర్తలపై అనేకవిధాలుగా హింసను ఉపయోగిస్తూ దాడులు, దౌర్జన్యాలకు పాల్పడు తుందన్నారు.దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురై ఆస్తినష్టాన్ని చవిచూస్తున్నారన్నారు.బీజేపీ ప్రభుత్వం అతి దారుణంగా కార్యకర్తల ఇండ్ల మీద పార్టీ కార్యాలయం మీద దాడులు దౌర్జన్యాలకు పాల్పడుతుందన్నారు. 1,647 ఇండ్లు ధ్వంసమై



నేలమట్టమయ్యాయని వారన్నారు.బీజేపీ అరాచకాలను ఎదురించకుంటే అక్కడి ప్రజలు బతికే పరిస్థితి లేదన్నారు.ఈ దాడులను ప్రజలు ప్రజాతంత్ర వాదులు తీవ్రంగా ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్రీనివాస్, రాముడు, శేషయ్య, రమేష్, శ్రీను, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య మహిళ కార్యక్రమం పరిశీలన



నవతెలంగాణ-అనంతగిరి

ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని గ్రామాలలో మహిళలకు తెలిసే విధంగా మన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు.మంగళవారం త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో అక్షరాస్యత, నిరక్షరాస్యత మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మహిళలకు సంబంధించిన అనుమానాల నివృత్తి కొరకు ఆరోగ్య పరీక్షల కొరకు త్రిపురవరం ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది ని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీప్రసన్న, డాక్టర్ రాగ మౌనిక, కళావతి, విజయకుమార్, శ్రీదేవి శైలజ ,మహేష్, మంజుల, రాధా, మహేశ్వరి ,గీత, పద్మావతి ,రాధా కిరణ్ ,విజయ ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలంలోని లెంకలపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ వర్కర్‌గా పనిచేస్తున్న అమరాబాదు సునీత ఇంటిలో మంగళవారం ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంటిలోని వస్తువులు కాలిపోయాయి.విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి అయితగోని వెంకటయ్య బాధితురాలికి రూ.5 వేల ఆర్థికసాయాన్ని అందజేసి ప్రభుత్వపరంగా సహాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కొండమల్లేపల్లి ఎంపీడీవో బాలరాజురెడ్డి అన్నారు.మంగళవారం ఎంపీడీవో కార్యాలయం నందు మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులకు, అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.జూన్ రెండవ తేదీన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని దానిని దృష్టిలో పెట్టుకొని సర్పంచులు కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు ప్రజలు అందరూ కూడా ప్రతి ఒక్కరు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సమస్య తలెత్తకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





పౌరహక్కులపై అవగాహన కల్పించిన

నాగారం : మండలపరిధిలోని ఢీకొత్తపల్లి గ్రామంలోని ప్రజలకు పౌరహక్కులపై మంగళవారం డిప్యూటీ తహసీల్దార్ షాహినిబేగం అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటరాములు, సీనియర్ అసిస్టెంట్ ఉప్పలయ్య, పంచాయతీ సెక్రెటరీ కొమ్ము అరుణ్, గ్రామస్తులు దేవరకొండ యాదగిరి, దేవరకొండ వెంకన్నతదితరులు పాల్గొన్నారు.

కంఠమహేశ్వర స్వామి దేవాలయానికి విరాళాలు ఇచ్చేందుకు ముందుకొస్తున్న దాతలు

నవతెలంగాణ-మోతె

మండలపరిధిలోని రాఘవపురం గ్రామంలో నిర్మించే దేవాలయానికి విరాళాలు ఇవ్వటానికి దాతలు ముందుకు వస్తున్నారు.మంగళవారం మాజీ సర్పంచ్ దుశ్చర్ల సోమయ్య భారతమ్మ స్వామి కల్యాణమండపానికి రూ.01,00,116,పాడిశెట్టి శ్రీహరి రాజేశ్వరి గుడిలోని టైల్స్‌కు రూ.1,00,116, బట్టిపల్లి నాగమల్లయ్యపద్మ రూ.51016,గుడి నిర్మాణానికి బొడ్డు సాలయ్య రూ.10 వేలు గుడి నిర్మాణకమిటీకి అప్పగించారు.ఈ కార్యక్రమంలో గౌడ జనహక్కుల పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షులు కె.శ్రీనివాస్‌గౌడ్,కోల లింగయ్యగౌడ్,దుశ్చర్ల ప్రకాశంగౌడ్, కృష్ణగౌడ్, సత్యనారాయణగౌడ్, బత్తిని మహేష్‌గౌడ్,మండలశ్రీనుగౌడ్, మండవ రాంగౌడ్,బూడిదశేఖర్‌గౌడ్, పాలకూరి కన్నయ్యగౌడ్, వెంకటేశంగౌడ్, లింగయ్యగౌడ్, బత్తిని వెంకటేశంగౌడ్, కారింగుల కిరణ్‌గౌడ్ పాల్గొన్నారు.

చిన వెంకట్‌రెడ్డి మృతి బాధాకరం

నవతెలంగాణ-కోదాడరూరల్

సింగారెడ్డి చినవెంకట్‌రెడ్డి మృతి బాధాకరమని పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు అన్నారు.మంగళవారం పట్టణంలో పబ్లిక్ క్లబ్ శాశ్వత సభ్యుడు సింగారెడ్డి చిన వెంకటరెడ్డి సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.చిన వెంకటరెడ్డి మృతివారి కుటుంబ సభ్యులతో పాటు సమాజానికి, పబ్లిక్‌క్లబ్‌కు తీరని లోటన్నారు. మంచితనానికి, మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా ఉండి అందరి హృదయాల్లో చెరగని ముద్రవేశారని ఈ సందర్భంగా వారిని స్మరించారు. అనంతరం వారి చిత్రపటానికి క్లబ్ సభ్యులతో కలిసి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు వక్కావంతుల



నాగార్జున,సెక్రెటరీ వల్లూరి రాంరెడ్డి, శాశ్వతసభ్యులు చిన్నపరెడ్డి, చింతలపాటి శ్రీనివాసరావు,కోక్కిరేణి హరిబాబు, ఎయిర్‌ఫోర్స్ వెంకటరెడ్డి,జానకిరెడ్డి, వెంకటేశ్వరరావు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

మద్యం తాగి వ్యక్తి మృతి

నవతెలంగాణ-కోదాడరూరల్

మద్యం అధికంగా తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన పట్టణంలో మంగళవారం చోటుచేసుకుంది.టౌన్ ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీకి చెందిన కొమ్మబట్ల వెంకటకృష్ణ (45)పట్టణంలోని సాయివెంకట దుర్గావైన్స్ దుకాణంలో మద్యం తాగి మృతి చెందడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు.పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆటోలో ప్రభుత్వాస్పత్రికి తరలించారు.మృతుని అన్న కొమ్మభట్ల వెంకటరమణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో పట్టణానికి చెందిన ఆలేటి రమేష్ కుమారుడు, ఆలేటి కేతన్ తీవ్ర గాయాలపాలై మృతిచెందాడు. మంగళవారం పట్టణంలోని రామ్ శివాజీ యూత్, రామ్ శివాజీ కాలనీ వాసులు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. తక్షణ సహాయంగా 62 వేల300 రూపాయలు వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు ఎండి జాయినుద్దీన్, రామ్ శివాజీ యూత్ సొసైటీ అధ్యక్షులు బోడ పట్ల శ్రీశైలం, బి.ఆర్.ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్,12వార్డు అధ్యక్షులు ఆలేటి కిషన్, ఆలేరు మహేంద్ర యువసేన అధ్యక్షులు జూకంటి వెంకటేష్, ఆలేటి భాస్కర్, ఆలేటి అజయ్, లైట్ మోటార్ వెహికల్ అధ్యక్షులు మండల రామ్మూర్తి, బి ఆర్ ఎస్ మైనార్టీ అధ్యక్షులు ఎండి షాబుద్దీన్, గోపరాజు వాసు,బోడ శ్రీకాంత్, బోడ రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

చీమల కొండూరులో కంటి వెలుగు



నవతెలంగాణ- భువనగిరిరూరల్

మండలంలోని చీమల కొండూరు గ్రామంలో మంగళవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆ గ్రామ సర్పంచ్ జీలుగు కవిత సతీష్ పవన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముందు చూపుతో పేద ప్రజలకు కార్పొరేట్ తరహాలో కంటి వైద్యం అందించాలని, గ్రామ గ్రామాన కార్యక్రమాన్ని చేపట్టారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కంచి లలిత మల్లయ్య, డాక్టర్ రమాదేవి, పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్, ఏఎన్ఎం శ్రీవాణి, మంగ పాండు ,నరసింగరావు, బాలస్వామి, సంతోష, పోశాలు, వెంకటేశం పాల్గొన్నారు.

సునీత మహేందర్ రెడ్డి దంపతులకు సన్మానం

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఉమ్మడి నల్గొండ డీఎల్ డీప చైర్మెన్ గా మరో రెండు సంవత్సరాలు కాలపరిమితి పొడిగిస్తూ పూర్వపు చైర్మెన్ మూత పిచ్చిరెడ్డి కి మరో అవకాశం కల్పిస్తూ,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జారీచేసిన సందర్భంగాపురస్కరించుకొని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి పిచ్చి రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. తన ఎన్నికకు సహకరించిన గొంగిడి సునీత దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

ఆందోల్ మైసమ్మ ఆలయ హుండీ లెక్కింపు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మండల పరిధిలోని దండు మల్కాపురంలోని శ్రీ ఆందోల్ మైసమ్మ ఉండి లెక్కింపును మంగళవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయం



ఆవరణలో ఉండి లెక్కింపు చేశారు. 76 రోజులకు గాను తొమ్మిది లక్షల 9 0 వేల 708 రూపాయలు ఆదాయం వచ్చినట్లు దేవాలయ కార్య నిర్వహణ అధికారి ఎస్ మోహన్ బాబు తెలిపారు. ఉండి లెక్కింపు నలగొండ పర్యవేక్షకులు శ్రీనివాస్ మూర్తి ఆధ్వర్యంలో లెక్కించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు సిద్దిపేట శేఖర్ రెడ్డి సర్పంచ్ వెల్వర్తి యాదగిరి, సుంకరి రమేష్, ముదిగొండ శంకరయ్య, చంద్రశేఖర్, నవీన్, ప్రతాపరెడ్డి, జంగారెడ్డి పోలీస్ సిబ్బంది ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్ సత్యవాణి, ఆలయ అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

రైస్ మిల్లర్ల దోపిడీని అరికట్టాలి

నవతెలంగాణ- రామన్నపేట

తరుగు, తేమా పేరుతో రైతుల ధాన్యాన్ని దోపిడీ చేస్తున్న మిల్లర్ల అక్రమాన్ని అరికట్టాలని మాజీ ఎంపీటీసీ సాల్వేర్ అశోక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ జమీరుద్దీన్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసిల్దార్ ఆంజనేయులుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని ఆరబెట్టడం, తాలు లేకుండా తూర్పార పట్టడం చేస్తున్నారని అయినప్పటికీ తరుగు తీయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. అలాంటి మిల్లర్లపై తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండలఅధ్యక్షులు ఎండి.ఎజాస్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గురుకు శివ, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి.మహబూబ్ అలీ, మండల యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి .జానీ, మండల కాంగ్రెస్ నాయకులు సంగిశెట్టి బాబు, వనం రవీందర్, బోయపల్లి మల్లేష్, రాములు, యాదయ్య, నోముల లింగస్వామి, అంకతి యుగంధర్, కంచి మల్లేష్, గోశిక మీనయ్య, ఎగ్బాల్, ఇంతియాజ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ -రాజాపేట

మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష మంగళవారం నాటికి 294వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకి చల్లూరిచిన్నపోచయ్య గంధమల్లవెంకటేశం , గోశికిరన్, కలకుట్లకొమురయ్య , బల్లనరహరి, కటకంనగేష్ ,కటకంశివ , కటకంప్రశాంత్, కటకంగణేష్, బల్లబలరాజు, గణపురంనర్సింహులు , లెల్లెపటిపాపిరెడ్డి, మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి గాడి పల్లి శ్రవణ్, ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్, మాజీ సర్పంచ్ నరేందర్, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

నవతెలంగాణ -ఆలేరురూరల్

రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కొనుగోలు కేంద్రాల వద్ద తడిసిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం ఏ షరతులు లేకుండా కొనుగోలు చేయాలని ఎంపీపీ గంధ మల్ల అశోక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొలనుపాక, గొలనుకొండ, షానాజీపేట, టంగుటూరు గ్రామాలలో ధాన్యం కొనుగోలు పూర్తి కాకపోవడం బాధాకరమన్నారు లారీల కొరత వల్ల ధాన్యం కొనుగోలు జరగడంలేదని సంబంధిత అధికారులు చెబుతున్నారని పేర్కొన్నారు .వెంటనే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి లారీల కొరత లేకుండా చూడాలి.

రేణుక ఎల్లమ్మ ముఖ ద్వారం ప్రారంభోత్సవం

నవతెలంగాణ- ఆలేరురూరల్



ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో కోటగిరి విటల్ గౌడ్ జ్ఞాపకార్థంగా వారి కుమారులు సత్యం భార్గవ్ ఏర్పాటుచేసిన కంట మహేశ్వర స్వామి సాహితీ రేణుక ఎల్లమ్మ ముఖద్వారం మంగళవారం మండల ఎంపీపీ గంధ మల్ల అశోక్ గ్రామ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్ ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య ,గ్రామ శాఖ అధ్యక్షుడు జంగ స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మామిడాల నరసింహులు, విద్యా కమిటీ చైర్మెన్ రాజబోయిన కొండల్ ,విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు మామిడాల భానుచందర్, నాయకులు ఐలయ్య ,జగతయ్య, మల్లేష్ ,పాండు, గణేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

గుట్ట హుండీ ఆదాయం రూ.2.28 కోట్లు

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి 19 రోజుల్లో హుండీలను మంగళవారం లెక్కించారు.ఇందులో నగదుగా రూ.2 కోట్లా 28 లక్షలా 25 వేల 14 రూపాయలు లభించగా 95 గ్రాముల మిశ్రమ బంగారం మూడు కేజీల 700 గ్రాముల మిశ్రమ వెండి లభించినట్టు ఆలయ అధికారులు తెలిపారు.దీంతోపాటు విదేశీ కరెన్సీ అమెరికా 657 డాలర్లు,ఆస్ట్రేలియా 15 డాలర్స్ ,కెనడా 15 డాలర్స్ ,సింగపూర్ 12 డాలర్స్ ,యూఏఈ 40 దినార్ ,మలేషియా 57 రింగిట్స్,ఒమాన్ 400 పైసా బహరేన్ 10దినార్ ,ఇంగ్లాండ్ 10 డాలర్స్ ,ఖతార్ 20 ,యూరోప్ 20 డాలర్లు లభించినట్టు తెలిపారు.



మహిళా రెజ్‌లర్ల అక్రమ అరెస్టులను దాడిని ఖండించండి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

మహిళ రేజ్‌లర్లపై బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ లైంగిక వేధింపులకు పాల్పడినందుకు గాను కేంద్ర ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోరాటం చేస్తున్న మహిళా రెజ్‌లర్లను అరెస్టు చేయడాన్ని ఖండించాలని, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి అన్నారు.మంగళవారం పార్టీ కార్యాలయం ఆవరణలో డివిజన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతియుతంగా మహిళా రేజర్లు నిరసన చేస్తున్న వారిని అడ్డుకొని ప్రాథమిక హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి డివిజన్ కార్యదర్శి యాక్కిరి సహదేవ్, శికిలం కుమారస్వామి, యిక్కిరీ శ్రీనివాస్, ఎలగందుల సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల గోసను పట్టించుకునే నాథుడే కరువయ్యాడు

- ధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతుల ధర్నా

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకుందామంటే రైతులను పట్టించుకునే నాథుడే లేదని మంగళవారం మండలకేంద్రంలో రైతులు ప్రధాన రహదారి ధర్నా నిర్వహించారు. అధికారులు ధాన్యాన్ని తూకం వేసేంతవరకు ధర్నా విరమించేది లేదని రైతులు బీష్మించారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ మార్కెట్లో పోసి 50 రోజులు గడుస్తున్నప్పటికీ వానాకాలం సీజన్ ప్రారంభం మార్కెట్లో ధాన్యం కొనుగోలు చేయకపోవడం ఏ ఒక్క అధికారులు స్పందించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్లో ధాన్యం తూకవేయడంలో జాప్యం లారీలలో జాప్యం రైస్ మిల్లర్లు జాప్యం



జరుగుతుందని అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లారీల కొరత కారణంగా కాంట వేయకపోవడం వేసిన ధాన్యం బస్తాలు రైస్ మిల్లులకు సకాలంలో తరలించడం లేదని, రైస్ మిల్లు యజమానులు దించుకోవడం లేదని తెలిపారు.వ్యవసాయ కార్మిక సంగం జిల్లా ఉపాధ్యక్షులు కోట రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట మార్కెట్లో పోసి 50 రోజులవుతున్న తూకం వేయకపోవడం అకాల వర్షాల వల్ల ధాన్యం రాశులు కొట్టుకపోయి ఎంతో నష్టపోయారన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి మార్కెట్లో నిలిచిపోయిన ధాన్యం రాశులను వెంటనే కొనుగోలు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు, ఈ ధర్నాలో రైతులు బుచ్చిరెడ్డి ,సైదులు, శీను, బిక్షపతి ,పాండు, వందలాది మంది రైతులు పాల్గొన్నారు.

త్రిబుల్ ఆర్ అలైన్ మెంట్ మార్చాలి

- 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ- భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లాలోని వివిధ గ్రామాల నుండి పోతున్న త్రిబుల్ ఆర్ అలైన్ మెంట్ మార్చి, 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం ఇచ్చి, సర్వం భూమి కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూమి ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట భూ బాధితులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్ష మంగళవారం రెండో రోజు కొనసాగింది. ఈ దీక్షలకు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ తరపున ఆయన సంపూర్ణ మద్దతు ప్రకటించి మాట్లాడారు. జిల్లాలో ఇప్పటికే బస్వాపురం ప్రాజెక్టుతో, కాలువలతో, బునాదిగాని, పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి పల్లి కాలువతో, జాతీయ రహదారితో చాలా పెద్ద ఎత్తున రైతులు తమ భూములను కోల్పోయిన పరిస్థితి ఉందన్నారు. మరోపక్క త్రిబుల్ ఆర్ పేరుతో ఉన్న కాస్త భూములు కూడా దక్కే పరిస్థితి లేదని ఆవేదన వెలుబుచ్చారు. మన తెలంగాణ



ప్రాంతంలోని నాలుగు జిల్లాలు కలుపుకొని 20 మండలాల్లో 120 గ్రామాల నుండి 100 కిలోమీటర్ల పైగా త్రిబుల్ ఆర్ రోడ్డు పోవడంతో 4000 ఎకరాలకు పైగా రైతులు తమ భూములను కోల్పోతున్న పరిస్థితి ఉన్నదని దీనితో రైతులతో పాటు దాని మీద ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుందన్నారు. ఇప్పటికైనా పాలకులు తమ నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రానున్న కాలంలో భూ బాధితులకు న్యాయం జరిగే వరకు సంపూర్ణ మద్దతు తెలియజేసి పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.



బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ- వలిగొండ రూరల్

మండలంలోని టేకుల సోమారం గ్రామంలోని ఎంఎంఎస్ గార్డెన్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం ఆ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నినిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర నాయకులు పైళ్ల రాజవర్ధన్ రెడ్డి హాజరై భవిష్యత్తులో చేపట్టబోయే కార్యచరణ గురించి వివరించారు.. జిల్లా నాయకులు మొగిళ్ల శ్రీనివాస్, సింగిల్ విండో సురకంటి వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కూనపురి కవిత, రైతు కోఆర్డినేటర్ పడమటి మమతానరేందర్ రెడ్డి, శ్రీరాముల నాగరాజు, గూడూరు శ్రీధర్ రెడ్డి,రేపాక ప్రదీప్ రెడ్డి,గుర్రం లక్ష్మారెడ్డి,డేగల పాండు,మద్దెల మంజుల,ఎమ్మె లింగస్వామి, సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వర్గ పోరాటాలకు దిక్సూచి సీఐటీయూ

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

కార్మిక వర్గ పోరాటాలకు దిక్సూచిగా సీఐటీయూ ఉందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. సీఐటీయూఆవిర్భవించి 53 ఏండ్లుపూర్తైన సందర్భంగా మంగళవారం పట్టణంలోని కొబ్బరికాయల హమాలీ యూనియన్ జెండా ఆవిష్కరణ చేసి స్వీట్స్ తినిపించుకొని కార్మికులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1970 మే 27 నుండి 30 వరకు కలకత్తాలో మహాసభలు నిర్వహించుకుని మే 30న సంఘం ఏర్పాటు అయిందని తెలిపారు. సంఘం ఆవిర్భవించిన 53 సంవత్సరాలలో కార్మికుల తరుపున అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. దేశంలో సుదీర్ఘంగా సాగిన రైల్వే కార్మికుల సమ్మె మొదలు కొని నేటివరకు అనేక పోరాటాలలో ముందుండి పోరాడిందన్నారు. నేడు బీజేపీ అధికారంలోకి వచ్చిన నుండి నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని,కార్మికులు కష్టపడి పనిచేసిన కనీసం కుటుంబం గడిచే పరిస్థితి లేదని కార్మికులు పోరాటాలలోకి రాకుండా ఉండడం కోసం కార్మికుల మధ్య అనైక్యత తీసుకురావడం కోసం మతోన్మాదం ముందుకు తీసుకువస్తుందన్నారు. బిజెపి మతోన్మాద విధానాలకు,కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు బబ్బురి పోశెట్టి,యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు కంబాల స్వామి,చుక్కల వెంకటేశం,నాయకులు శ్రీశైలం,వెంకట్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : కార్మిక వర్గ పోరాటాలకు దిక్సూచిగా సిఐటియు ఉందని ఆ స్ఫూర్తితో హక్కుల సాధన కోసం కార్మిక ఐక్య పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం అన్నారు. మంగళవారం సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన నుండి నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని,కార్మికులు కష్టపడి పనిచేసిన కనీసం కుటుంబం గడిచే పరిస్థితి లేదని కార్మికులు పోరాటాలలోకి రాకుండా ఉండడం కోసం కార్మికుల మధ్య అనైక్యత తీసుకురావడం కోసం మతోన్మాదం ముందుకు తీసుకువస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు మాయ కృష్ణ, బోడ భాగ్య, గడ్డం ఈశ్వర్,నాయకులు బాబు పాల్గొన్నారు.



చౌటుప్పల్



యాదగిరిగుట్ట

చౌటుప్పల్ : కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం సీఐటీయూరాజీలేని పోరాటాలు నిర్వహిస్తోందని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.పాషా తెలిపారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలో, మండల పరిధిలో సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 1970లో సీఐటీయూ ఏర్పడిందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న కార్మికుల పక్షాన సీఐటీయూ పోరాటాలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు బత్తుల దాసు, కలకుంట్ల శివ, చింతపల్లి రంగారెడ్డి, అమరేందర్ లచ్చునాయక్, మైసయ్య, రాములు,పెంటయ్య పాల్గొన్నారు.



గొర్రెల కాపర్లకు రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి

నవతెలంగాణ -తుర్కపల్లి

మండలంలో వెంకటాపురం గ్రామానికి చెందిన గుంటి లావణ్య నాగరాజు కుమారుడైన గుంటి గణేష్ సోమవారం గొర్రెలను మేపుతూ పిడుగుపాటుకు మృతిచెందాడని, కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు డిమాండ్ చేశారు. మంగళవారం గణేశ్ భౌతిక కాయాన్ని ఆయన సందర్శించి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బీమా మాదిరిగా సంఘంలోని సభ్యులందరికీ ఉచిత బీమా సౌకర్యం కల్పించాలని,18 సంవత్సరాలు నిండిన వారందరినీ సభ్యులుగా తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బుడుమ శ్రీశైలం, సహాయ కార్యదర్శి ఎల్లంల సత్యనారాయణ,జిల్లా కమిటీ సభ్యులు తెల్జూరి మల్లేశం, సిఐటియు జిల్లా నాయకులు పోతరాజు జహంగీర్, రైతు సంఘం జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్య, కురుమ సంఘం అధ్యక్షులు గుండా భాస్కర్,మండల నాయకులు గుంటి చంద్రయ్య,గుంటి రాములు, కడెం శ్రీను,గుండా బిక్షపతి, దోంటిక శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్ను తగ్గించేందుకు కృషి

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

మున్సిపాలిటీలో ఇంటి పన్నులు పెరిగి పెను భారంగా మారాయని, ప్రజల నుండచి ఫిర్యాదులు అందుతున్నాయని దీంతో ఇంటి పన్నులను తగ్గించాలని ప్రజులు కోరుతున్నారని ఎంత అవకావముంటే అంతవరకు ఇంటి పన్నులు తగ్గించేందుకు కృషి చస్తానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీ అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా చర్చించినట్టు తెలిపారు. డ్రెయినేజీలు, సీసీరోడ్లు, కొండూరు రోడ్డులోని శ్మశాన వాటికకు దారి ఏర్పాటు చేయడం కోసం నిధులు రూ.50లక్షలు మంజూరు చేసినట్టు తెలిపారు. పట్టణంలో అన్నపూర్ణ క్యాంటిన్ ఏర్పాటు చేయడానికి రూ.30లక్షలు మంజూరు చేయడానికి తీర్మానం చేసినట్టు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ వేన్‌రెడ్డి రాజు, వైస్ చైర్మెన్ బత్తుల శ్రీశైలం, కమిషనర్ భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఇంటి పన్నులు తగ్గించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతి

మున్సిపాలిటీకి సంబంధించిన ఇంటి పనులు తగ్గించాలని, ద్విచక్రవాహనదారులపై పోలీసులు వేస్తున్న చలాన్లను వెంటనే నిలిపివేయాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. మున్సిపాలిటీలో ఏక గ్రీవంగా తీర్మానం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపించడంతో సీపీఐ(ఎం) నాయకులు పాలక వర్గానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహ, జిల్లా కమిటీ సభ్యులు ఎండి.పాషా, మున్సిపల్ వైస్ చైర్మెన్ బత్తుల శ్రీశైలం, ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, కౌన్సిలర్ దండ హిమబిందు అరుణ్‌కుమార్, నాయకులు బత్తుల దాసు, మంటిపల్లి మల్లేశం, శ్రీనివాస్, శ్రావణ్ పాల్గొన్నారు.

గురుకులం సీట్లు సాధించిన పుట్టపాక విద్యార్థులు

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

మండలంలోని పుట్టపాక ప్రభుత్వ పాఠశాల కు చెందిన 14 మంది విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో సీట్లు సాధించి రికార్డ్ సృష్టించారు.సీట్లు సాధించిన వారిలో నక్కబోతు విజయశ్రీ,రావిరాకిల హరిణి,సామల హర్షిని,దొంతగాని చరణ్ తేజ,ఎస్.ఉమారా,ఆడెపు వర్షిత(కారుణ్య),సుక్క నక్షత,కోడెం సాయిచరణ్, నల్ల అరుణ్య,సుక్క లాస్య,సుక్క నిత్య,కట్టల నిషిత,ఏర్పుల దీక్షిత,సుక్క దీపిక ఉన్నారు .

వర్షం బీభత్సవం

- విరిగిపడ్డ నాలుగు స్తంభాలు
- కూలిపోయిన చెట్లు

నవతెలంగాణ -ఆలేరు రూరల్



మంగళవారం ఉదయం ఉరుములు మెరుపులతో కురిసిన భారీ వర్షానికి ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామంలో నాలుగు కరెంటు స్తంభాలు విరిగి రోడ్డు మీద పడ్డాయి. అదేవిధంగా పెద్ద పెద్ద వృక్షాలు ఈదురు గాలులకు కూలి ఇండ్ల మీద పడ్డాయి. ప్రాణ నష్టం ఏమి జరగలేదు. ఆస్తి నష్టం మాత్రం జరిగింది. వెంటనే గ్రామ సర్పంచ్ పులగం పద్మ యాదిరెడ్డి సమస్యను తెలుసుకొని విద్యుత్ అధికారులకు ఫోన్ చేసి 6:00 గ్రామంలో కరెంటు లేకున్నా సరే అనే నిర్ణయం తీసుకొని నాలుగు స్తంభాలు నాటించి కరెంటు వైర్లు కలిపి గ్రామానికి విద్యుత్ అంతరాయం కలవకుండా చూశారు. అదేవిధంగా పెద్ద పెద్ద చెట్లు కూలిపోవడంతో గ్రామ సిబ్బంది చేత వాటిని తొలగించి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూశారు.

తడిసిన ధాన్యం

మండలంలోని గొలనుకొండ గ్రామంలో సుమారు 45 రోజులు కిందట కొనుగోలు కేంద్రం ప్రారంభించారు కానీ ఇప్పటివరకు కూడా ధాన్యం మొత్తం కొనలేదు. సోమవారం ,మంగళవారం కురిసిన భారీ వర్షాలకు మిషన్ ద్వారా పట్టిన ధాన్యం సంచుల్లో ఉంచిన ధాన్యం తడిసి ముద్దయింది. ప్రభుత్వం టార్పిన్లు ఇవ్వకపోవడం బాధాకరమని రైతులు చెబుతున్నారు అదేవిధంగా లారీల కొరత వల్ల ధాన్యం తీసుకోకపోవడం వల్లనే ధాన్యం తడిసిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .మిగిలి ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు ఆవేదనతో ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు.

ఆలేరుటౌన్ : ఆలేరు పట్టణంలో మంగళవారం ఉదయం ఉరుములు ,మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. భారీ వర్షం కారణంగా రెండు గంటల పాటు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. రోడ్లన్నీ జలమయమయ్యాయి. రైలు, బస్సు హైదరాబాద్ ఇతర ప్రాంతాలకు నిత్యం వివిధ పనులపై ప్రయాణించేవారు ఉదయాన్నే వెళ్లేవారు, వర్షంలో తడుసుకుంటూనే వెళ్లాల్సి వచ్చింది.మోటర్ వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పేపర్ డిస్ట్రిబ్యూట్స్ బాయ్స్ కి వర్షం కారణంగా ఇబ్బంది తలెత్తింది. శ్రీ కనకదుర్గ దేవి వార్షికోత్సవం సందర్భంగా శ్రీ కనకదుర్గ ఆలయంలోకి రావాల్సిన భక్తులు , వర్షం కారణంగా భక్తుల రాక ఉదయం తగ్గింది. వర్షం వెలిసిన తర్వాతనే మహిళా భక్తులు బోనాలు అమ్మవారికి సమర్పించారు. వ్యవసాయ మార్కెట్లో వర్షానికి వడ్లు తడిచాయి. వర్షం ఒక గంట 30 నిమిషాల పాటు కురిసింది.

ఘనంగా సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ- చిట్యాల టౌన్

సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవంసందర్భంగా మంగళవారం పట్టణ కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయం ముందు జెండా ఆవిష్కరణ మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు ఏనుగు వెంకట్ రెడ్డి ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల పక్షాన సీఐటీయూ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు ,తదితరులు. పాల్గొన్నారు

కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి షాక్

చండూర్ : మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్య అనుచరుడు, మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు ఆయన అనుచరులతో కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి చలమల్ల క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో మంగళ వారం ఆయన క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు. దీంతో రాజగోపాల్ రెడ్డికి షాక్ తగిలింది.రానున్న రోజుల్లో కాంగ్రెస్ తెలంగాణలో బలపడుతుందని ధీమా వ్యక్తం చేశారు.

ప్రయివేట్ పాఠశాలల్లో అధిక ఫీజులను నియంత్రించాలి

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని ప్రయివేట్ పాఠశాలలో వసూలు చేస్తున్న అధిక ఫీజులు నియంత్రించాలని బీజేవైఎం ఆధ్వర్యంలో మంగళవారం నాంపల్లి తహసిల్దార్ అంబటి ఆంజనేయులుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలు వసూలు చేస్తున్న అధిక ఫీజులు కట్టలేక నిరుపేద విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని ఈ విద్యా సంవత్సరం ఫీజులను ప్రభుత్వం నిర్ణయించాలని అన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రవైట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో పానగంటి మహేష్, నాంపల్లి శివ, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

మిస్సింగ్ కేసు నమోదు

నాంపల్లి :మండలంలోని దేవత్‌పల్లి గ్రామానికి చెందిన కుందారపు ధనమ్మ 29/05/2023 ఉదయం 10:30 కి ఇంట్లో నుండి ఎవరికీ చెప్పకుండా బయటికి వెళ్లి తిరిగి మంగళవారం మధ్యాహ్నం వరకు రాలేదు.దీంతో చింతపల్లి మండలం ఘడియగౌరారం గ్రామానికి చెందిన ధనమ్మ తండ్రి జక్కుల సత్తయ్య ఫిర్యాదు మేరకు ఎస్సై ఆవులనాగరాజు మిస్సింగ్ కేసు నమోదు చేశారు.ఆచూకీ తెలిసిన వారు 8712670229, 9951816871లకు ఫోన్ ద్వారా సమాచారం అందించగలరని కోరారు.

ప్రజాగర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-వేములపల్లి

జూన్ 4న కొత్తగూడెంలో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆపార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు కోరారు.మంగళవారం మండలకేంద్రంలో బహిరంగ సభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు జిల్లా యాదగిరి, పాల్గొన్నారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

దేవరకొండ:తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్ అధికారులకు సూచించారు. వచ్చేనెల 2వ తేదీ నుండి 22 వ తేదీ వరకు తెలంగాణ అవతరణ ఉత్సవాల నిర్వహణ సందర్భంగా మంగళవారం ప్రజా ప్రతి నిధులు, మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.ఈ సమావేశంలో రైతుబంధు కమిటీ మండల చైర్మెన్ సిరందాసు కృష్ణయ్య, ఎంపీడీవో శర్మ, తహసీల్దార్ రాజు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

వాసవిమాతా ఆలయంలో ప్రత్యేకపూజలు

కొండమల్లేపల్లి:కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్ రోడ్డులో ఉన్న వాసవి మాత కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మంగళవారం ఆలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్యుల సంఘం ఆధ్వర్యంలో 12వ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి అభిషేకం,హోమం, విష్ణు సహస్ర నామం, లక్ష్మీనారాయణ కల్యాణవేడుకలను ఘనంగా నిర్వహించారు, అనంతరం హాజరైనటువంటి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జనార్దన్ , పాండరయ్య, జగన్ ,నరసింహ ,కుమార్, బుచ్చి రాములు, వెంకటయ్య తదితర భక్తులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

కొండమల్లేపల్లి:గుర్తుతెలియని వాహనం బైక్‌ను ఢీకొన్న ఘటనలో యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి కొండమల్లేపల్లి పట్టణంలో చోటు చేసుకుంది.ఎస్సై వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం.. పెండ్లిపాకుల గ్రామానికి చెందిన బొడ్డుపల్లి వెంకటేష్ వయసు 22 సంవత్సరాలు హైదరాబాదులో టీవీఎస్ షో రూమ్ లో విధులు నిర్వహిస్తున్నాడు వెంకటేష్ కు ఈనెల 11వ తేదీన వివాహం కావడంతో మంగళవారం 16వ పండగ ఉన్నందున మంగళవారం రాత్రి హైదరాబాద్ నుంచి బైక్ పై పెండ్లిపాకల గ్రామానికి వస్తుండగా మార్గమధ్యలో గల కొండమల్లేపల్లి కొత్త బాయి ఎక్స్ రోడ్ వద్దకు రాగానే రాత్రి ఒంటిగంట సమయంలో గుర్తుతెలియని వాహనం బైకును బలంగా ఢీకొనడంతో వెంకటేష్ అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు, మృతిని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని సీసీపుటేజీ ల ద్వారా ఆ రాత్రి వచ్చి పోయే వాహనాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. పెండ్లి అయ్యి 16 రోజులు గాక ముందే పెండ్లి కుమారుడు చనిపోవడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి.

ఆటోబోల్తా-ఒకరు మృతి

పెన్‌పహాడ్:ఆటో ట్రాలీ బోల్తా పడి ఒకరు మృతి చెందిన సంఘటన మండలపరిధిలోని జానారెడ్డినగర్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది.ఎస్ఐ బత్తిని శ్రీకాంత్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. జానారెడ్డినగర్ గ్రామంలో తుల్జాభవాని పండుగ నిర్వహిస్తున్న సందర్భంగా అంగోతు అజయ్(18), భూక్యాగోపాల్, భూక్యాచాంప్లా, భూక్యా వరుణ్ లు కలిసి గ్రామం నుండి గుడేపూకుంటతండాకు ధరావత్ హుస్సేన్ యొక్క ఆటో ట్రాలీలో వెళ్తున్న క్రమంలో మండలశివారులోని కల్వర్టు దాటగానే మూలమలుపు వద్ద వచ్చేసరికి ఆటోట్రాలీని అతివేగంగా, అజాగ్రత్తగా నడిపినందున మూలమలుపు వద్ద అదుపు తప్పి రోడ్డు మీద బోల్తాపడింది.దీంతో అందరికీ బలమైన గాయాలు తగలగా వారిని అంబులెన్స్‌లో తరలించారు.కాగా చికిత్స పొందుతూ డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్న అజయ్ మరణించాడు.కాగా మృతుని తల్లి అంగోతు నాగమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'ప్రయివేట్' దీటుగా వెంపటి ప్రాథమికపాఠశాల

నవతెలంగాణ-తుంగతుర్తి

అదొక ప్రభుత్వ పాఠశాల.... కానీ ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా నడుస్తుంది.అక్కడ విద్యా బోధన కానీ... సౌకర్యాలు కానీ చూస్తే షాక్ అవుతారు... ఇంతకీ ఆ స్కూల్ ప్రత్యేకత ఏంటి? ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్ పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి... చిన్న చిన్న గ్రామాల్లోనూ ప్రయివేట్ స్కూల్స్ వచ్చేస్తున్నాయి.ఇలాంటి సమయంలో ప్రభుత్వ పాఠశాలలలో తమ పిల్లలను చదివించడానికి ఏ తల్లిదండ్రులు ఇష్టపడరు.కానీ అక్కడి విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రం తమ పిల్లలను ఆ ప్రభుత్వ పాఠశాలకే పంపాలి అనుకుంటున్నారు. రూ.వేలకు వేలు ఖర్చు చేసి ప్రయివేట్ స్కూళ్లకు పంపడం కన్నా.... ఈ ప్రభుత్వ పాఠశాలలో చదివించడం ఎంతో మంచిది అని అభిప్రాయపడుతున్నారు ఆ గ్రామస్తులంతా.

వెంపటి ప్రాథమిక పాఠశాల ఇలా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది

ప్రయివేట్ స్కూళ్లలో ఉండే మాదిరిగా గోడలపై పాఠ్య పుస్తకంలో ఉన్న పద్యాలు, ఆల్ఫాబెటికల్, రకరకాల బొమ్మలతో పాటు, ఫ్లవర్స్, టేబుల్స్, జాతీయ నాయకుల ఫొటోలు అందంగా కనిపించేలా తీర్చిదిద్దారు.అలాగే బోధనలో కొత్త కొత్త విధానాలను ప్రవేశపెడుతున్నారు.వెంపటి గ్రామ ప్రాథమిక పాఠశాలలో మొత్తం 256 మంది విద్యార్థులు ఉన్నారు.అక్కడ పనిచేసే ఉపాధ్యాయుల పిల్లలతో పాటు, ఎంతో మంది ప్రభుత్వ ఉపాధ్యాయుల, ఇతర ఉద్యోగుల పిల్లలను కూడా ఆ పాఠశాలకు పంపడం జరుగుతుంది. విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు,పాటలు, క్రీడలు, క్విజ్ తదితర సాంస్కృతిక కార్యక్రమాలను నేర్పించడం ఆ పాఠశాల యొక్క ప్రత్యేకత.విద్యార్థులు దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారు.ప్రయివేట్ పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలకు పంపుతున్న తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయురాలు వెంకట్రామనర్సమ్మ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎంతో భవిష్యత్ ఉండేలా చేస్తామని దీమా వ్యక్తం చేశారు.ఇటీవల ప్రకటించిన గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో 23 మంది విద్యార్థులకు గాను 14 మంది ఎంపికయ్యారు, అదేవిధంగా ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష రాసిన 15 మందికి గాను 14 మంది ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందాన్ని విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు గ్రామ ప్రజలు అభినందించారు.

గురుకుల సీటు సాధించిన వెంపటి ప్రాథమిక పాఠశాల విద్యార్థిని గౌరు ఆశ్రుత



మా పాఠశాల మాకు ఓ ప్రత్యక్ష గుడిలా కనిపిస్తుంది. ప్రశాంత వాతావరణంలో ఇంటిని మరిపించే విధంగా మా పాఠశాల ఆవరణం ఉంటుంది. మాపాఠశాలలో జాతీయ నాయకులు, కవులు, శాస్త్రవేత్తల జీవితాలపై ప్రత్యేకంగా వివరించడం జరుగుతుంది.స్పోకెన్ ఇంగ్లీష్‌పై ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తారు.మా పాఠశాల ఉపాధ్యాయుల అందరి సహకారంతో నేను గురుకుల సీటు సాధించా.వారికి నా ప్రత్యేక ధన్యవాదాలు.

పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయి

వెంపటి ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం-వెంకట్రామనర్సమ్మ



వెంపటి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకట్రామనరసమ్మ అరకొర వసతులతో ప్రారంభమైన పాఠశాల అంచలంచెలుగా ఎదిగి సకల సదుపాయాలతో నేడు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యా బోధన అందిస్తున్నది. దాతల సహాయంతో గ్రామ ప్రజల ప్రత్యేకచొరవ, ఉపాధ్యాయుల సహకారం మరువలేనిది. పర్యావరణం,పరిశుభ్రత, పచ్చదనానికి పెద్దపీట వేస్తూ ,విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో బోధన కొనసాగిస్తున్నాం.శారీరక, మానసిక ఆరోగ్యం పెంచేందుకు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.



ఉపాధ్యాయబృందానికి, గ్రామస్తులకు అభినందనలు

సర్పంచ్-అబ్బగానిపద్మ

ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్ది బలోపేతం చేయడానికి కృషిచేసిన ఉపాధ్యాయ బృందానికి, గ్రామ ప్రజలకు సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు.విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయడమే కాకుండా నాణ్యమైన విద్యను అందించేందుకు మా పాఠశాల ఉపాధ్యాయ బృందం నిరంతరం కృషి చేస్తుంది.పాఠశాలలో విద్యార్థుల కోసం విద్యుత్ సౌకర్యం, తాగునీరు కోసం వాటర్ ప్లాంట్, సరిపడా ఫర్నిచర్, కాంపౌండ్ వాల్, వంటశాల అన్నింటితో ప్రైవేట్ పాఠశాలను మరిపించేలా ఉంది.గ్రామప్రజలు,దాతల సహకారంతో మండలంలోని మా పాఠశాలను ఉన్నతస్థానంగా తీర్చిదిద్దిన ప్రధానోపాధ్యాయురాలు వెంకట్రామ నరసమ్మ, ఉపాధ్యాయ బృందం పాలకుర్తి ఎల్లయ్య, బీనపల్లి శ్రీనివాస్, పాలకూరి జ్యోతి, మల్లెపాక రవీందర్, గుండ్ల ఆంజనేయులు, స్వాతి ,రమాదేవి మంజుల లకు ప్రత్యేక ధన్యవాదాలు.



నకిరేకల్‌లో చిరుమర్తి మార్నింగ్ వాక్

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో మంగళవారం మార్నింగ్ వాక్‌లో భాగంగా స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పర్యటించారు.ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి ప్రజలను ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా పిల్లలను, వృద్ధులతో మాట్లాడి వారి చదవులను, ఆరోగ్య పరిస్థితులను, వార్డులలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులకు పెన్షన్ అందుతుందా.. లేదా.. అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. సీసీ రోడ్లు, డ్రెయినేజీ, విధి దీపాలు, విద్యుత్ స్థంబాల సమస్యలను తెలుసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిరుపేద కుటుంబానికి చెందిన కొలను ప్రియాంక ల్యాప్ టాప్ కావాలని అడగడంతో కొనిస్తామని హామీ ఇచ్చారు. నుంకి మానస బి. పార్మసీ చదువుతుండడంతో ఆమెకు ఒక సంవత్సరం కాలేజీ ఫీజు ను కడుతానని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరు పార్టీలకతీతంగా బీఆర్ఎస్ కు మద్దతు పలకాలని వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ను గెలిపించాలని కోరారు.

సీపీఐ ప్రజాగర్జనకు పెద్దఎత్తున తరలిరండి

నవతెలంగాణ-చింతలపాలెం

జూన్ 4వ సీపీఐప్రజా గర్జనకు పెద్దఎత్తున తరలిరావాలని రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సృజన అన్నారు.మండలకేంద్రంలో మంగళవారం నిర్వహించిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆమె మాట్లాడారు.అనంతరం సభ విజయవంతం కోసం పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి,మండల కార్యదర్శి చింతిరాల రవి, మండల నాయకులు చిత్తలూరి వీరబాబు, బుక్య రామారావు, తోకల సైదులు, గొంగరెడ్డి వెంకట్‌రెడ్డి, మదన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ :జూన్ 4వ తేదీన భద్రాద్రి కొత్తగూడెంలో సీపీఐ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు.మంగళవారం బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.దేశంలోనూ ,రాష్ట్రంలోనూ లౌకిక ప్రజాస్వామ్యశక్తులను ఏకం చేసేందుకు తమ పార్టీ కృషి చేస్తుందన్నారు.మతతత్వ కులతత్వాలకు తాము వ్యతిరేకమన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నియంతృత్వ,రాజ్యాంగ వ్యతిరేకవిధానాలను అనుసరిస్తుందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు, జిల్లా నాయకులు కంబాల శ్రీనివాస్,దేవరం మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, ఎల్లావుల రాము, కొప్పోజు సూర్యనారాయణ,సోమగాని కృష్ణ ,జడవెంకన్న, మామిడి వెంకయ్య, వాసుదేవరావు,జక్కుల శ్రీను, స్టాలిన్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన పూజా కార్యక్రమాలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని దుపహాడ్ గ్రామంలో నిర్మించిన శ్రీశ్రీ సీతారామ, పరమేశ్వర, దుర్గామాత నూతన దేవాలయంలో మూడు రోజులు జరగవలసిన పూజా కార్యక్రమాలలో మొదటిరోజు మంగళవారం గణపతి పూజ పుణ్యవచనం, వాస్తు పూజ, వాస్తుహోమం వాస్తు పరిషత్మీకరణ, పంచగవ్య, అగ్ని మధనం, మౌళి మల్లాది హోమం, అష్టసితి హోమం, పీఠ పూజలు, సర్వతోభద్ర వంటపం, వాహన యోగం, పూజ తీర్థ ప్రసాద వినియోగం వేదపండితులు బొర్రా వాసుదేవాచార్యులు, ముత్తారం ఇటువంటి రామయ్యశర్మ, నరేందర్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్, దేవాలయ నిర్మాణకర్త బిట్టు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం రైతులకు ఇవ్వాలి

నవతెలంగాణ-నాగారం

అకాలవర్షానికి నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం వెంటనే ప్రభుత్వం ఇవ్వాలని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి కడియంకుమార్ డిమాండ్ చేశారు.మంగళవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీల సమస్య లేకుండా చూసి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల నాయకులు గుడిపూడి వెంకటేశ్వర్లు,కండెభిక్షం, నిర్మల,మారయ్య, రాములు, ఎల్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



త్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చాలని కలెక్టరేట్ వద్ద రైతుల నిరసన ధర్నా

- అరెస్టు తుర్కపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలింపు

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

త్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద రైతులు చేపట్టిన ధర్నా మంగళవారం నాటికి రెండో రోజుకు చేరుకుంది. కాగా మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను సందర్భంగా కలెక్టరేట్ జిల్లా మంత్రి జగదీశ్ రెడ్డి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజయ్యారు. ఈ మేరకు మంత్రి వస్తున్న విషయం తెలుసుకున్న రైతులు ఉదయమే మంత్రిని కలిసేందుకు ప్రయాత్నం చేశారు. రైతులు ఆదోళన నేపథ్యంలో కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున్న పోలీసులు మోహారించారు. దీంతో ఉదయం కలిసేందుకు ప్రయాత్నం చేసిన ఫలితం లేకుండా పోయింది. సమీక్ష సమావేశం అనంతరం కలెక్టరేట్ నుంచి మంత్రి వెళ్ళేందుకు సన్నాధ్గం అవుతున్న నేపథ్యంలో తెలుసుకున్న రైతులు కలెక్టరేట్ ప్రధాన ద్వారం వద్ద గడ్డిమోపు తెచ్చి అక్కడి నుంచి వెళ్ళానివ్వాకుడా అడ్డుకోవడం కోసం దగ్ధం చేశారు. పెద్ద ఎత్తున్న కలెక్టరేట్ ముందు ఆదోళనకు దిగారు. దీంతో పోలీసులు ప్రధాన గేటు ద్వారం కాకుండా కలెక్టరేట్లో నుంచి కలెక్టర్ బంగ్లాకు వెళ్ళే గేటు నుంచి మరోక ద్వారం నుంచి రోడ్డుపైకి వచ్చారు. గమణించిన రైతులు ఒకే సారి మంత్రి కాన్వాయిని అడ్డుకుని దానికి పై దాడి చేసే ప్రయాత్నం చేశారు. అప్పటికి భద్రత సిబ్బంది, పోలీసులు, వారికి అడ్డుకుని కాన్వాయి అక్కడి నుంచి పంపించారు. ప్రభుత్వం వెంటనే త్రిబుల్ఆర్ అలైన్‌మెంట్ రద్దు చేసే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముందు బిష్మించి కూర్చున్నారు. పోలీసులు, రైతులు మధ్యన గొద్దిసేపు వాగ్వాదం జరిగింది. నాయకులను అరెస్టు చేసి , తుర్కపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో రైతులు తంగెలపల్లి రవికుమార్, పల్లెర్ల యాదగిరి, బిజెపి నాయకులు గూడూరునారాయణరెడ్డి తో పలువురు ఉన్నారు.

కంట మహేశ్వర స్వామి ఎల్లమ్మ కల్యాణ మహోత్సవంలో హరి శంకర్ గౌడ్

నవతెలంగాణ -ఆలేరు రూరల్



మండలంలోని కొలనుపాక గ్రామంలో కంట మహేశ్వర స్వామి ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సుదగాని హరి శంకర్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం హరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ కంట మహేశ్వర స్వామి ఎల్లమ్మ తల్లి కల్యాణం ఎంతో వైభవంగా నిర్వహించినందుకు గౌడ పెద్దలు అందరికీ ప్రత్యేక అభినందనలు, ఈ ఉత్సవాలు గ్రామీణ సంస్కృతి సంప్రదాయాలను పెంపొందించుటకై కాకుండా గ్రామాల్లోని ప్రజలు అందరూ కుల మతాలకు అతీతంగా కలిసిమెలిసి జీవించేందుకు గ్రామీణ పండుగలు బోధపడతాయని వారు పేర్కొన్నారు. అనంతరం కంఠమహేశ్వర స్వామి ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం కొరకు 20వేల రూపాయలు విరాళాన్ని ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం వారిని శాలువతో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దూసరి రాఘవేంద్ర గౌడ, సంఘం అధ్యక్షులు బైరి రమేష్ ,పాపరాజు, సభ్యులు మిట్టపల్లి పాండు, నల్లగొని బలరాం, బైరి కాలి ,సుధాకర్, రఘు ,లక్ష్మి ,మిట్టపల్లి భాస్కర్, సందీప్, కర్ణాకర్ ,సతీష్ ,శంకర్, శ్రీనివాస్, రామకృష్ణ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

రెండో ఓటరు జాబితా సవరణకు సహకరించాలి

-తహసీల్దార్ పులి సైదులుగౌడ్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



రెండవ ఓటరు జాబితా సవరణ కార్యక్రమానికి రాజకీయ పార్టీలు సహకరించాలని తహసీల్దార్ పులి సైదులుగౌడ్ పేర్కొన్నారు.మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెండో ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా రాజకీయ పార్టీల మండలస్థాయి ప్రతినిధులతో అవగాహనా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18ఏండ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు.చనిపోయిన వారి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించాల్సి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మురళీమోహన్, ఎంపీడీవో గుండగోని యాదగిరిగౌడ్, ఆర్ఐ తరుణ్, సీపీఐ(ఎం) మండలకార్యదర్శి చెరుకు పెద్దులు, సీపీఐ నాయకులు వెంపటి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు శాంతిరెడ్డి, బీజేపీ తరాల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు గణేష్ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక జేఏసీ రాష్ట్ర కన్వీనర్ పాలడుగు సుధాకర్

నవతెలంగాణ - భువనగిరి



గ్రామపంచాయతీ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక జేఏసీ రాష్ట్ర కన్వీనర్ పాలడుగు సుధాకర్ అన్నారు. మంగళవారం జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా సదస్సు బందెల బిక్షం అధ్యక్షతన జరుగగా ముఖ్యఅతిథిగా సుధాకర్ హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు ఉద్యోగ కార్మికులను సమస్యలు పరిష్కరించాలని ఏళ్ల తరబడిగా పోరాటాలు చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనాలు మూడు కేటగిరీలుగా నిర్ణయించి 15,500, 19, 500, 22, 900 చెల్లించాలని ఇన్సూరెన్స్ పథకం అమలు చేయాలని, ఈఎస్ఐ పిఎఫ్ అమలు చేయాలని, డబల్ బెడ్రూం ఇల్లు ఇవ్వాలని పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని డిమాండ్ల సాధన కోసం జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన దఫలవారీగా చేయనున్నట్లు తెలిపారు.12న జిల్లా కలెక్టర్ కార్యాలయం ధర్నా నిర్వహిస్తున్నామని పోరాటంలో కార్మికులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.అనంతరం జిల్లా జేఏసీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎందుకున్నారు. జేఏసీ కమిటీ చైర్మన్ గా దాసరి పాండు, ప్రదాన కార్యదర్శి గణపతి రెడ్డి, కోశాధికారిగా, వెంకటేశం కన్వీనర్లుగా పొట్ట యాదమ్మ, గడ్డం ఈశ్వర్, బంజర భిక్షం, బాలమణి, సాయిలు, యాదగిరిలను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం, జిల్లా సహాయ కార్యదర్శి బాలకృష్ణ, బోడ భాగ్య, నాయకులు రెడ్డబోయిన ఐలయ్య, యాదగిరి రమేషు బాబు సాయిలు, సలీం, నరసింహ ఎల్లమయ్య, కిష్టయ్య పాల్గొన్నారు

జావిద్‌ను పరామర్శించిన బీర్ల అయిలయ్య

నవతెలంగాణ -ఆలేరుటౌన్



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య మంగళవారం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఆలేరు పట్టణ ఎన్ఎస్ఐ అధ్యక్షుడు ఎండి.జావిద్‌ను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బోడుప్పల్ సమీపంలోని కాకతీయ హాస్పిటల్లో పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ధైర్యంగా ఉండాలని కోరారు.పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ పాల్గొన్నారు.

ఇట్లా కాలిస్తే ఎట్లా..?

- వరి కొయ్యలను తగులబెడుతున్న రైతులు
- తద్వారా పర్యావరణ కాలుష్యం..
- సారం దెబ్బతింటున్నదంటున్న శాస్త్రవేత్తలు
- మేలు చేసే సూక్ష్మ జీవులు చనిపోయి పంట దిగుబడి తగ్గే ప్రమాదం
- రైతుల ఆరోగ్యానికి, జీవరాశులకు హాని
- అవగాహన కల్పించడంలో వ్యవసాయశాఖ విఫలం

నవతెలంగాణ- నల్లగొండ



గతంలో కొడవళ్లతో వరిని మొదళ్ల వరకు కోసేవారు. ప్రస్తుతం యంత్రాలు అందుబాటులోకి రావడంతో మొదళ్ల వరకు కాకుండా 25 నుంచి 30 సెంటీమీటర్ల ఎత్తులో కోస్తున్నాయి. దీంతో గడ్డి కొయ్య కాళ్ల రూపంలో పంట అవశేషంగా మిగులుతున్నది. వీటిని రైతులు మడిలోనే తగులబెడుతున్నారు. ఇది పర్యావరణ కాలుష్యానికి కారణమవుతున్నది. కాల్చడం వల్ల అపార నష్టాలున్నాయంటూ శాస్త్రవేత్తలు పదేపదే చెబుతున్నా మెజార్టీ రైతులు వినకుండా వరి కొయ్యలను కాల్చుతూనే ఉన్నారు. తద్వారా తాను తీసుకున్న గొయ్యిలో తానే పడ్డట్లు అవుతున్నది. ఈ విధానం వల్ల ప్రకృతి దెబ్బతినడమేకాదు, అన్నదాత అన్ని రకాలుగా నష్టపోతున్నాడు. పంటకు మేలు చేసే సూక్ష్మజీవులు చనిపోవడమే కాకుండా సారవంతమైన భూమి దెబ్బతినడంతో దిగుబడిపై కూడా ప్రభావం చూపుతున్నది. వాతావరణం కలుషితమవుతున్నది.

అప్పట్లో దొడ్డినిండా పశువులు ఉండడం వల్ల వాటి మేత కోసం గడ్డిపోచను కూడా విడిచిపెట్టకుండా.. కొడవళ్లతో వరిని మొదళ్ల వరకు కోసేవారు. ఎండబెట్టి కుప్పవేసి ఏడాదంతా పశువులకు మేతగా ఉపయోగించే వారు. ఇప్పుడు పశువులు లేకుండా పోయాయి. రైతుకు గడ్డి అవసరం లేకుండాపోయింది. వరికోత యంత్రాలు వచ్చిన తదుపరి గడ్డిని కుప్పవేసే రైతులను వేళ్లపై లెక్కపెట్టే పరిస్థితులు వచ్చాయి. మారిన ప్రపంచీకరణ నేపథ్యంలో.. ప్రస్తుతం రైతులు వరిపంట కోతకు యంత్రాలను వినియోగిస్తున్నారు. పంటకు, పంటకు మధ్య సమయం తక్కువ ఉండడంతో వరికోసిన తర్వాత మిగిలిన కొయ్యకాళ్లు, వరిగడ్డిని కంపోస్టుగా మార్చుకోవడంపై రైతులకు అవగాహన లేకపోవడంతో పొలంలో ఉన్న కీటకాలను, వ్యాధికారక జీవులు నశింపచేయవచ్చన్న అపోహతో చాలా మంది రైతులు వరి కొయ్య కాళ్లను, గడ్డిని తగులబెడుతున్నారు.

తగులబెట్టడం వలన అనేక నష్టాలు...

వరి కొయ్యలను తగులపెట్టడం వల్ల వాతావరణ కాలుష్యం పెరుగుతున్నది. ఉత్తర భారతదేశంలో ఈ కారణంగా శీతాకాలంలో తీవ్రస్థాయిలో కాలుష్య సమస్యలు ఎదురవుతున్నాయని ఇప్పటికే అనేక పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. సాధారణంగా సూక్ష్మజీవులు పంటకు వేసే ఎరువులను మొక్కలకు అందిస్తాయి. కానీ కొయ్యలను తగులపెట్టడంతో అవి చనిపోవడంతో రైతులు వేసే ఎరువులు మొక్కకు అందే అవకాశం లేకుండాపోతున్నది. కొయ్యకాళ్లను కాల్చడం వల్ల నేలలోని సేంద్రీయ కర్బనం, కార్బన్‌డైఆక్సైడ్‌గా మారి వాతావరణంలో ఉష్ణోగ్రత పెరగడానికి కారణమవుతున్నది. పొగ, ధూళికణాలు గాలిలో కలవడం వల్ల పర్యావరణం దెబ్బతింటుంది. అలాగే పొలాల్లో తిరిగే ముంగిసలు, ఉడుములు, నెమళ్లు, తొండలు ఇలా అనేక జీవరాసులు చనిపోతున్నాయి. ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుంది. ఇది సాగుకు ఏ మాత్రం శ్రేయస్కరం కాదు.

కలియ దున్నినా..కుప్ప పెట్టినా.. బంగారమే

వరిపంట కోసిన వెంటనే కొయ్యకాళ్లను తగులబెట్టకుండా పొలంలో మిగిలిన తేమను ఉపయోగించుకుని దున్నాలని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దున్నడం వల్ల కొయ్యకాళ్లు మట్టితో కప్పబడి కుళ్లే ప్రక్రియ ప్రారంభం అవుతుంది. తద్వారా సేంద్రియ ఎరువుగా మారుతుంది. ఇలా చేయడం వల్ల వేసవిలో నేలలో పగుళ్లు రాకపోవడం, తేమ ఆవిరి కావడం తగ్గి తొలకరిలో పడిన వర్షపునీరు నేలలోకి ఇంకిపోవడం ద్వారా నేలకోతకు గురికాకుండా ఉంటుంది. ఒక టన్ను వరి గడ్డి కావాలంటే.. ఆ వరి పెరుగుదలకు 18.9 కిలోల పొటాషియం, 6.2 కిలోల నత్రజని, 1.1 కిలోల భాస్వరంతోపాటు కొంత మోతాదులో సూక్ష్మపోషకాలు అవసరం అవుతాయి. కొయ్యకాళ్లను భూమిలో కలియ దున్నితే, గడ్డి ద్వారా పోషకాలన్ని తిరిగి నేలకు చేరతాయి. లేదా ఈ పంట అవశేషాల వ్యర్థాలను కంపోస్టు చేయడం ద్వారా సేంద్రియ ఎరువుగా తయారు చేసుకోవచ్చు. వానాకాలంలో దమ్ము చేసేటప్పుడు ఎకరానికి 50 కిలోల సూపర్ ఫాస్ఫేట్ వేస్తే నేలలో మిగిలిపోయిన వరికొయ్యలు తొందరగా కుళ్లిపోతాయి. తర్వాత నాటే వరి పంటకు నేల ద్వారా పోషకాలు అందుబాటులోకి వస్తాయి. ఈవిధానంపై ఆయా మండలాల్లో వ్యవసాయ అధికారులు అవగాహన కల్పిస్తున్నా, క్షేత్ర స్థాయిలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తు న్నాయి. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఇదే పరిస్థితి కనిపిస్తుంది.

అధికారులు విఫలం

వరికొయ్యలను తగులబెట్టకుండా రైతులకు అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు. జిల్లాలో రైతులు మరో సాగుకు పొలాన్ని సిద్ధం చేయడం కోసం వరి కొయ్యలకు నిప్పు పెడుతున్నారు. ఇలా చేయడం వల్ల జరిగే నష్టాలను, వరి పంట కోసిన తర్వాత కాల్చకుండా సేంద్రియ ఎరువుగా తయారయ్యే విధానాలపై అవగాహన కల్పించాలి.